KANCHARLA

# మనసులో మాట

నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

## కోస్తాంధ్ర

తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | ఏలూరు

శనివారం 18 ఏప్రిల్ 2026 పేజీలు : 16

## బాల్య వివాహాలను

# నిర్మూలించాలి

**- అధికారులతో సమీక్షించి, గోడపత్రికలను ఆవిష్కరించిన జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి**




**ఏలూరు, ఏప్రియల్ 17(మనసులో మాట)..** జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో శుక్రవారం బాల్య వివాహాలు నిర్మూలనపై తీసుకోవలసిన చర్యలపై అధికారులతో సమీక్షించి,గోడపత్రికలను జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని, నిర్మూలనకు సమాజం అంతా కలిసికట్టుగా పనిచేయ్యవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బాల్యవివాహాలు బాలికలు ఆరోగ్యం, విద్య మరియు భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. బాలికలకు విద్య అందించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మహిళలు పురుషులతో దేంట్లోనూ తక్కువ కాదని, ఉన్నత విద్యావంతురాలైన తరవాత తన కాళ్లపై తాను నిలబడిన తరవాత వివాహం చేయాలన్నారు. 18 సంవత్సరాలు లోపు బాలికలకు, 21 సంవత్సరాలు లోపు బాలురకు వివాహం చేయడం చట్ట విరుద్ధమని, అలాంటి ఘటనలు గమనించిన వెంటనే అధికారులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ గోడపత్రికలు ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు అవగాహన పెంపొందించి, బాల్యవివాహా లను పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యమని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలు విద్యకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, వారి భవిష్యత్తును సురక్షితంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ సూచించారు. రాబోవు అక్షయ తృతీయ నాడు శుభకార్యాలకు చాలా శుభం జరుగునని మంచి లగ్నమని బాల్యవివాహాలు చేయడానికి అవకాశం ఎక్కువగా ఉందని వాటిని అరికట్టడానికి సంబంధిత శాఖలందరూ సమన్వయం తో నిశితంగా పరిశీలించి నిఘా ఉంచాలన్నారు. ప్రత్యేకించి దేవాలయాల వద్ద దేవాలయాలుకి అనుబంధంగా ఉన్న కళ్యాణ మండపాలలోనూ ఏ విధమైన బాల్య వివాహము జరగకుండా చూడాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ శ్రీమతి వెట్రీ సెల్వీ ఆదేశించారు. మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ జిల్లా బాలల సంరక్షణ యూనిట్ మరియు క్రాఫ్ స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో అక్షయ తృతీయ నాడు బాల్యవివాహాలు జరగకుండా నిరోధించాలని ప్రతి ఒక్కరూ వారి వారి శాఖల పరిధిలో గ్రామస్థాయిలో మరియు కమ్యూనిటీ లెవెల్ లో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ప్రత్యేకించి 10వ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు, ఇంటర్ విద్యార్థులు పట్ల వారి నడవడికల పట్ల నిఘా ఉంచాలని గ్రామస్థాయిలో అంగన్వాడీ కార్యకర్తలు ,స్కూల్ టీచర్లు , గ్రామ వెల్ఫేర్ సెక్రెటరీ , మహిళా సంరక్షణ కార్యదర్శులు తదితరులు సమన్వయం తో పనిచేయాలని తెలియజేశారు. జిల్లాలోని అన్ని శాఖల వారు వారి గ్రామస్థాయి అధికారుల వరకు సరైన దిశా నిర్దేశం చేసి జిల్లాలో ఎక్కడా బాల్య వివాహాలు జరగకుండా చూడాలని, ఎక్కడైనా బాల్యవివాహం జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే 1098 టోల్ ఫ్రీ నెంబర్ కు లేదా ఎమర్జెన్సీ పోలీస్ నంబర్ 112 కు కాల్ చేసి వివరాలు తెలియజేయవచ్చన్నారు. దేవాదాయ ధర్మదాయ శాఖ వారు ప్రతి గుడిలోనూ బాల్యవివాహాలను నిరోధించటం, బాల్య వివాహంలో పాల్గొన్న , జరిపించిన విధించే శిక్షలు గురించి అవగాహన కల్పించే పోస్టర్లను ప్రదర్శించాలన్నారు. వివాహం కొరకు రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తు వచ్చిన వెంటనే వధువు, వరుడు వయస్సు ధృవీకరణ సర్టిఫికెట్లకు స్కూల్ స్టడీ సర్టిఫికెట్ ని ప్రామాణికంగా తీసుకోవాలని ఆధార్ ప్రామాణికంగా తీసుకున్నప్పుడు వారి యొక్క స్కూల్ ఎన్రోల్మెంట్ డేట్ అఫ్ బర్త్ తో ధృవీకరించుకోవాలన్నారు. చేయాలన్నారు.



## నిడదవోలు సమస్యలు పరిష్కరించండి

**నిడదవోలు మనసులో మాట ఏప్రియల్ 17..** తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గం లో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిడదవోలు పట్టణం పర్యటన సందర్భంగా పట్టణంలో అనేక సంవత్సరాలుగా పరిష్కారం కాని సమస్యలు వెంటనే పరిష్కారం అయ్యే చర్యలు తీసుకోవాలని మంత్రి కందుల దుర్గేష్ ని సీపీఎం నాయకులు నిడదవోలు పట్టణ ప్రజల సంక్షేమ సంఘం అధ్యక్షులు జువ్వలరాంబాబు కలిసి కోరారు. ఇప్పటికే పట్టణ ప్రజల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పలు పౌర సంఘాలు పట్టణ సమస్యలు పరిష్కారం కోసం మంత్రి కి వినతి పత్రాలు అందించారు ఇప్పటికే అనేక సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తున్న మంత్రి కందుల దుర్గేష్ కి మరో సారి రాంబాబు సమస్యలు వివరించారు. స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీ గా ఎంపికై నియోజకవర్గం కేంద్రంగా ఉన్న పట్టణంలో 100పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణంకోసం - మిగతా వార్త 2లో



**ఆరోగ్యకరమైన రాజమహేంద్రవరం లక్ష్యంగా**

## పార్కుల అభివృద్ధి

**- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

**- రూ.76,00,000 లతో ఆర్వీ నగర్ ఉమెన్స్ పార్క్ అభివృద్ధికి శ్రీకారం**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 17:** స్థానిక 43వ డివిజన్ పరిధిలోని ఆర్వీ నగర్‌లో ప్రత్యేకంగా మహిళల కోసం నిర్మించబడిన ఉమెన్స్ పార్కులో రూ. 76,00,000 లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల కోసం ప్రత్యేకంగా నిర్మించబడిన ఈ పార్క్‌కు ప్రత్యేక చరిత్ర ఉందని, చుట్టుపక్కల ప్రాంతాల మహిళలు గత ఐదు సంవత్సరాలుగా - మిగతా వార్త 2లో

## జర్నలిస్టు రామ్మూర్తిని పరామర్శించిన వైసీపీ నేత డాక్టర్ గూడూరి



మిగతా 2

## మాతా శిశు మరణాలు లేకుండా కృషి చెయ్యాలి

**అధికారులు, వైద్యులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సమీక్ష ...**



ఏలూరు, ఏప్రియల్ 17(మనసులో మాట).. జిల్లాలో మాతా, శిశు మరణాలను పూర్తిగా నివారించేందుకు వైద్యులు, ఐసిడిఎస్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి, జీరోశాతం నమోదుకు కృషిచెయ్యాలని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆదేశించారు. జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో శుక్రవారం మాతా, శిశు మరణాలు నివారణపై జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో అధికారులు, వైద్యులతో జిల్లా కలెక్టరు సుదీర్ఘంగా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో జనవరి టూ మార్చి మాసాలలో 2 మాతృ మరణాలు, 43 శిశు మరణాలు సంభవించాయని, జరిగిన ప్రతీ మరణంపై - మిగతా వార్త 2లో



**స్వీయ గణన నమోదు చేసిన కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ఎస్పీ జి.బిందు మాధవ్**

## స్వీయ గణన నమోదుపై అవగాహన కలిగించాలి

మిగతా 2



## జర్నలిస్టు రామ్మూర్తిని పరామర్శించిన వైసీపీ నేత డాక్టర్ గూడూరి

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 17:** రోడ్డు ప్రమాదంలో గాయపడిన సీనియర్ జర్నలిస్టు, మనసులో మాట పత్రిక కోస్తాంధ్ర చీఫ్ బ్యూరో పీ రామమూర్తిని స్థానిక వీఎల్ పురం రోడ్డులో గల చక్రధర్ హాస్పిటల్ లో వైసీపీ రాజమండ్రి లోక్ సభ లోక్ సభ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ పరామర్శించారు. ఈ నెల 15న బుధవారం రాత్రి స్థానిక అనుశ్రీ సినిమా థియేటర్ సమీపంలో చాలా వేగంగా ఓ బైక్ వచ్చి రామమూర్తి బైక్ ను ఢీకొట్టాడు. దీంతో రామమూర్తి కుడి చేతికి బలమైన గాయమైంది. కుడి చేతి చిటికెన వేలు ఫ్రాక్చర్ అయింది. చక్రధర్ హాస్పిటల్ లో శుక్రవారం ఆపరేషన్ చేశారు. విషయం తెలుసుకున్న డాక్టర్ గూడూరు శ్రీనివాస్ హాస్పిటల్ కు వచ్చి పరామర్శించారు. అలాగే సీనియర్ జర్నలిస్టులు టీ శ్రీనివాస్, సీహెచ్ రాజు, రవికుమార్ తదితరులు హాస్పిటల్ కు వచ్చి రామమూర్తిని పరామర్శించారు.

### ఆరోగ్యకరమైన రాజమహేంద్రవరం లక్ష్యంగా

## పార్కుల అభివృద్ధి

- **మొదటి పేజీ తరువాయి** ఈ పార్క్‌ను విస్తృతంగా వినియోగిస్తున్నారని తెలిపారు. పార్క్ అభివృద్ధి కోసం రూ.76 లక్షల వ్యయంతో సమగ్ర సుందరీకరణ పనులు చేపడుతున్నామని వెల్లడించారు. ఈ పనుల్లో భాగంగా

- కాంపౌండ్ వాల్ ఎత్తు పెంపు, గ్రిల్స్ ఏర్పాటు
- డస్ట్ అండ్ గ్రావెల్ వాకింగ్ ట్రాక్
- ఓపెన్ ఆడిటోరియం విత్ ప్రొజెక్టర్
- సెంట్రల్ సీటింగ్ ఏరియా
- పాలీకార్బొనేట్ గ్రీన్ హౌస్ నిర్మాణం
- యోగా ప్లాట్‌ఫార్మ్‌కు ఎంఎస్ రూఫ్
- గ్రీనరీ కోసం డ్రిప్ ఇరిగేషన్ సిస్టమ్
- చిన్నారుల ఆటపరికరాలు, ఓపెన్ జిమ్ ఎక్విప్మెంట్
- పెయింటింగ్, ఆర్ట్ వర్క్, బ్యూటిఫికేషన్ పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. వారం రోజుల్లో పనులు ప్రారంభించి, రెండు నెలల్లో పూర్తి చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్‌కు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. పనులు పూర్తయ్యాక వాకర్స్, మహిళలు, కుటుంబాలు మరింత సౌకర్యవంతంగా ఈ పార్క్‌ను వినియోగించుకోగలరన్నారు.

**ఆరోగ్యకరమైన రాజమహేంద్రవరం నిర్మాణమే కూటమి ప్రభుత్వ లక్ష్యం..**
ప్రజలకు మెరుగైన పార్కులు, వాకింగ్ ట్రాక్స్, గ్రీనరీ అందిస్తే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందన్నారు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్. ఆరోగ్యకరమైన మానవ వనరులే అభివృద్ధికి బలమైన పునాది" అని ఎమ్మెల్యే వాసు పేర్కొన్నారు. ఇప్పటికే నగరంలో 25 నుండి 30 పార్కులను అభివృద్ధి కోసం ఎంపిక చేసి ఫేజ్-1, ఫేజ్-2 పనులు ప్రారంభించామని ఆయన తెలిపారు. అలాగే నగరంలోని ప్రతి వర్గానికీ సమాన న్యాయం చేస్తూ, ప్రతి డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నిడదవోలు సమస్యలు పరిష్కరించండి

- **మొదటి పేజీ తరువాయి** వెంటనే చర్యలు తీసుకోవాలని ,ఆర్టీసీడిపో ఆధునీకరణ నూతన భవనం. ఎక్స్ప్రెస్ సర్వీసులు పెంచాలి 3మినీ స్టేడియం నిర్మాణం పూర్తి చేసి వాకర్స్ కోసం ట్రాక్ ఏర్పాటు చెయ్యాలని 4వీ=ా సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ లు కోసం నూతన భవనాలు నిర్మించాలని,నిడదవోలు సంత మార్కెట్ చర్చ్ పేట వద్ద ఐ లవ్ అంబేద్కర్ సర్కిల్ పార్క్ ఏర్పాటుకు వెంటనే నోటిఫైచేసి రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కి నియోజక వర్గంలో సముచిత స్థానం కల్పించాలి. పట్టణంలో 1200మంది టిడ్కో ఇళ్ల లబ్ది దారులకు ఇళ్లు వెంటనే అందించాలని ,పట్టణంలో మూసి వేసిన ఎస్సీ సాంఘీక సంక్షేమ హాస్టల్స్ పునరుద్ధరించాలని, కంసాలిపాలెం.. మాధవరం మధ్య ఎర్ర కాలువపై వంతెన నిర్మాణం చేపట్టాలని కోరారు .నిడదవోలు పట్టణంలో ఎస్సీల శ్మశాన వాటిక కోసం అదనంగా మూడు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జన సేన పట్టణ అధ్యక్షులు రంగా రమేష్,మండల అధ్యక్షులు పోలిరెడ్డి వెంకట రత్నం, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాతా శిశు మరణాలు లేకుండా కృషి చెయ్యాలి



- **మొదటి పేజీ తరువాయి** సవివరమైన మెడికల్ ఆడిట్ జరగాలన్నారు. వీటిపై సమగ్ర విచారణ చేసి వైద్యసిబ్బంది కారణంగా మరణాలు సంభవించాయని తేలితే సదరు సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టరు హెచ్చరించారు. జిల్లాలో మాతా, శిశు మరణాలు నివారించడంలో భాగంగా గర్భిణీ స్త్రీలు ఆరోగ్య పరిరక్షణపై గైనకాలజిస్ట్ లు పీడియాట్రిషియన్స్ తో ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలకు శిక్షణ అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలు పరిధిలోని గర్భిణులకు దీర్ఘకాలిక వ్యాధులు, రక్తహీనత, డయాబెటిస్, బిపి, తదితర ఆరోగ్య పరీక్షలను ముందుగానే చేయించి, అందుకు తగిన విధంగా వైద్యసేవలు అందేలా చూడాలని అన్నారు. ప్రసవ సమయంలో తల్లి, బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉండేలా ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు ముందునుండే గర్భిణీస్త్రీలు ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, వైద్యసేవలు, తగు జాగ్రత్తలను తెలియజేయ్యాలని అన్నారు. హై రిస్క్ ప్రెగ్నెన్సీ కేసుల్లో చివరివరకు వేచి చూడకుండా గర్భం దాల్చిన నాటి నుండే ఎక్కువ జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ గర్భవతి అయితే ఇబ్బంది ఉన్నప్పుడు వారికి ముందుగానే అవగాహన కలిగించాలని ఆదేశించారు. సుఖ ప్రసవాలకు మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలని, పరిస్థితి జఠిలమైతే మాతా,శిశు సంరక్షణకు తప్పని పరిస్థితుల్లో రెండవ ప్రాధాన్యతగా సిజేరియన్ కి అనుమతిని యివ్వాలని అన్నారు. వైద్య సిబ్బంది రోగులకు సేవాభావంతో సేవలందించేలా అధికారులు, సిబ్బంది పర్యవేక్షించాలని అన్నారు. పిల్లలు పుట్టినప్పుడు తల్లి పాలు ఇచ్చేవిధానం, ఆరోగ్యలక్షణాలు,తదితర విషయాలను బాలింతలకు అవగాహన కల్పించాలని జిల్లా ఐసిడియస్ పిడిని జిల్లా కలెక్టరు ఆదేశించారు. నెలలు నిండని ప్రసవం కేసులుపై వైద్యులు అధ్యయనం చెయ్యాలని అన్నారు. ఈ మూడు మాసాలలో జిల్లాలో గత సంవత్సరం సంభవించిన 2 మాతృ మరణాలు, 43 శిశు మరణాలపై కేసులు వారీగా జిల్లా కలెక్టరు సంబంధిత వైద్యులతో సమీక్షించారు. అవాంఛిత గర్భధారణ, కౌన్సిలింగు మరియు వైద్యసలహా కోసం 181 టోల్ ఫ్రీ నెంబరును మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఐటిడిఏ పరిధిలో అయిదు మండలాలు ఉన్నాయని, అవాంఛిత గర్భధారణ, యువత డ్రగ్స్, మత్తు పదార్థాలు బారిన పడకుండా, బాల్యవివాహాలను నిరోధించడానికి అవగాహన సదస్సులు నిర్వహించాలని అన్నారు.జంగారెడ్డిగూడెం ఏఎస్పీ అధ్యక్షతన మండలానికి ఒకటి చొప్పున అయిదు అవగాహన సదస్సులు నిర్వహించాలని, ముందుగా తెలియచెయ్యాలని నేను గాని జిల్లా జాయింటు కలెక్టరు గాని తప్పక హాజరు అవుతామని తెలిపారు.

### స్వీయ గణన నమోదు చేసిన కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ఎస్పీ జి.బిందు మాధవ్

# స్వీయ గణన నమోదుపై అవగాహన కలిగించాలి

**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 17..** జనగణన -2027లో భాగంగా 'స్వీయ గణన' నమోదు కార్యక్రమంపై ప్రజలకు విస్తృత అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ హరేంధిం ప్రసాద్, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బిందు మాధవ్ శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ లో స్వీయ గణన నమోదు ప్రక్రియను పూర్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వీయ గణనలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ నెల 16 నుంచి 30వ వరకు సెన్సెస్ పోర్టల్ నందు కుటుంబ యజమానులు వారి స్వీయ వివరాలు భారత ప్రభుత్వ వెబ్సైట్ లో స్వయంగా నమోదు చేసుకొన ప్రజలందరికీ అవకాశం కల్పించిందన్నారు. జిల్లాలోని ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు కూడా https://se.census.gov.in పోర్టల్ ద్వారా స్వీయ గణన చేసుకోవాలని సూచించారు. స్వీయ గణన నమోదు పూర్తిగా స్వచ్ఛందమని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా, విజయవంతంగా నిర్వహించడానికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# ప్రత్తిపాడులో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో 8వ పోషణ పక్వాడ

### పాల్గొన్న పిడి సి హెచ్ లక్ష్మి, రాష్ట్ర ఖాదీ చిన్న పరిశ్రమల వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు...

### చిన్నారుల మెదడు అభివృద్ధికి తల్లిదండ్రులు దోహదపడాలి



**ప్రత్తిపాడు (మనసులో మాట ) ఏప్రిల్ 17..** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు గ్రామంలో ఐసిడిఎస్ ప్రత్తిపాడు ప్రాజెక్ట్ సిడిపిఓ పద్మావతి ఆధ్వర్యంలో 8వ పోషణ పక్వాడ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ లక్ష్మితో పాటు ఖాదీ చిన్నతరహా పరిశ్రమల వైస్ చైర్మన్ కొమ్ములు కన్నబాబు, ప్రముఖ న్యాయవాది బుగతా శివ హాజరయ్యారు. ఐసిడిఎస్ ప్రత్తిపాడు సెక్టార్ అంగన్వాడి కేంద్రం వద్ద నిర్వహించిన ఈ పోషణ పక్వాడ కార్యక్రమంలో గర్భిణీ బాలింతలు ఆరు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లల తల్లులకు పిల్లల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

సూపర్ డే లో చిన్నారి తండ్రులను భాగస్వామ్యం, ప్యాకెట్ మరియు సంప్రదాయ చిరుతిల్లు మధ్య తేడా, ఆట బొమ్మల సేకరణద్వారా చిన్నారులను ఉత్తేజంపజేయడం, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం బాలింతలకు పోషక పదార్థాలను అందించారు. పిల్లల పెంపకాలలో తండ్రులు కూడా బాధ్యత వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ చిన్నారులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దే ప్రక్రియ అంగన్వాడి కేంద్రాల ద్వారానే ప్రారంభమవు తుందని తెలిపారు.

చిన్నారులకు రెండు సంవత్సరాలు వయస్సు వచ్చేసరికి మెదడు 80 శాతం అభివృద్ధి చెందుతుందని ఆరు సంవత్సరాల వయసు వచ్చేసరికి మెదడు పూర్తిగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చెడు అలవాట్లు స్క్రీన్, టీవీ మొబైల్ ఫోన్లకు మరియు ఐస్క్రీం చక్కెర వంటి పదార్థాలకు వంటి వాటికి దూరంగా ఉంచాలని కోరారు. చిన్నారులు తాత అమ్మమ్మ నాయనమ్మలు మంచి మంచి కథల ద్వారా వాళ్లకు మెదడు అభివృద్ధి ప్రక్రియలో దోహదపడాలని సూచించారు.తమ తమ పిల్లలకు ఇంటి లోపల మరియు బయట ప్రదేశాలలో ఆటలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.దీని ద్వారా శారీరక నైపుణ్యాలు మెరుగుపడతాయని సామాజిక భావోద్వేగా వికాసం పెరుగుతుందన్నారు. మంచి పోషకాలు అందించాలని దీని ద్వారా రోగ నిరోధక శక్తి పెరుగుతుందని మెదడు అభివృద్ధికి సహాయపడు తుందని ఈ సందర్భంగా వారు తెలిపారు.

చిన్నారుల పెంపకాలలో తండ్రిలు కూడా బాధ్యతలు తీసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కుమార్ బాబు, ఏపీఎం జి శ్రీనివాసరావు, ప్రత్తిపాడు జగ్గంపేట సిడిపిఓ లు టి డి ఆర్ పద్మావతి, యం పూర్ణిమ, కూటమి నాయకులు మూరా చంటిబాబు, గోపి, సూపర్వైజర్లు , వరలక్ష్మి, సూర్యకుమారి, చక్రవేణి, మంగా రత్నం, సునీత, ఐసిడిఎస్ టీచర్ లు, హెల్పర్ లు, పలువురు గర్భిణీలు బాలింతలు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.



## బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు అవసరం

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 17:** రోజురోజుకీ వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ఆయా ముఖ్య కూడళ్ళ వద్ద చలివేంద్రాలు మరిన్ని ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని ఆర్యాపురం అర్బన్ బ్యాంక్ చైర్మన్ చల్లా శంకర్రావు అన్నారు. స్థానిక గోరక్షణ పేట వద్ద ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహం ఎదురుగా శ్రీకారం ఫంక్షన్ హాల్ అధినేత,ఆర్యాపురం బ్యాంకు డైరెక్టర్ కప్పల సూర్య ప్రకాష్, గన్నాబత్తుల ఆంజనేయులు సౌజన్యంతో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని చల్లా శంకర్రావు, రాజమహేంద్రవరం జనసేన పార్టీ అధ్యక్షులు వై. శ్రీనివాస్ చేతుల మీదగా ప్రారంభించారు. చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన సూర్య ప్రకాష్, ఆంజనేయులుని అతిధులు అభినందించారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరంలో ఆలయాల చైర్మన్లు, డైరెక్టర్లు, జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఉద్యోగుల పీజీఆర్ఎస్ కు అర్జీలు



**కాకినాడ (మనసులో మాట ) ఏప్రిల్ 17..** ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం నిమిత్తం శుక్రవారం సాయంత్రం కాకినాడ కలెక్టరేట్ ప్రజావాణి హాలులో ఉద్యోగుల ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి డా. టి. తిప్పేనాయక్ ఉద్యోగుల నుంచి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులకు సంబంధించిన వివిధ సమస్యలపై అర్జీలు అందాయని ఆయన తెలిపారు. ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలోని ఉద్యోగుల సమస్యల పరిష్కార నిమిత్తం ప్రతినెల 3వ శుక్రవారం ఉద్యోగుల ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్విని చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ వివిధ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం విక్రయానికి రైతులు సిద్ధం కావాలి

**- ఏడీఏ పి. స్వాతి**



**పిఠాపురం, (మనసులో మాట) ఏప్రిల్ 17:** పిఠాపురం మండలంలో ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ ప్రక్రియ ప్రారంభమైందని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు పి. స్వాతి ఒక ప్రకటనలో తెలిపారు. 17 శాతం తేమ కలిగిన గ్రేడ్-ఏ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ. 2,389, సాధారణ రకానికి రూ. 2,369 మద్దతు ధరగా ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. ధాన్యం విక్రయించదలుచుకున్న రైతులు తమ పరిధిలోని కొనుగోలు కేంద్రాల సిబ్బందిని కలిసి వివరాలు అందజేయాలని ఆమె సూచించారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని మద్దతు ధర పొందాలని కోరారు.

# చారిత్రాత్మకం మహిళా రిజర్వేషన్ బిల్లు

**- దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ రోజు - జగనన్న ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసింది**

**- మహిళాభ్యున్నతికి వైసిపి హయాంలో అనేక పథకాల అమలు - కానీ చంద్రబాబు పాలనలో మహిళా పథకాలకు తూట్లు**

**- దివాన్ చెరువు వద్ద ఫ్లైవోవర్ బ్రిడ్జి మా ఘనతే - మిగిలిన ఫ్లైవోవర్‌లను కూటమి ప్రభుత్వం అటకెక్కించింది**

**- రెండేళ్ళు గడుస్తున్నా మోరంపూడి ఫ్లైవోవర్ సర్వీస్ రోడ్డు ఏది? - రైల్వే స్టేషన్ అభివద్ధి పట్ల నిర్లక్ష్య ధోరణి**

**- మద్యం, ఇసుక, కబ్జాలతో దోచుకుంటున్న ఇవిఎం ఎమ్మెల్యే**

**- మీడియా సమావేశంలో మాజీ ఎంపి, వైసిపి జాతీయ అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 17:** మహిళలకు చట్ట సభల్లో 33శాతం రిజర్వేషన్ కల్పిస్తు కేంద్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లును తీసుకురావడం దేశంలో చారిత్రాత్మకమని, సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజని రాజమహేంద్రవరం పార్లమెంట్ మాజీ సభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ అన్నారు. స్థానిక మార్గాని ఎస్టేట్‌లోని సిటీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో భరత్ రామ్ మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్ ముందుకు 2023లోనే వచ్చిందన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు చట్టం కానున్న దశలో మహిళా అక్కా, చెల్లెమ్మలు అందరికి శు భాకాంక్షలు తెలిపారు. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తూ బిల్లు తీసుకురావడాన్ని వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి గతంలోనే స్వాగతించారని తెలిపారు. జగన్‌మోహన్ రెడ్డి మహిళా పక్షపాతి అని, మహిళల అభ్యున్నతి కొరకు జగన్ పాలనలో అనేక పథకాలను అమలు చేసి వేలాధి కోట్ల రూపాయలను మహిళల ఖాతాల్లో వేశారని తెలిపారు. 33 లక్షల మంది మహిళలకు ఇళ్ళ స్థలాలు అందించడమే కాకుండా ఇళ్ళు కట్టించే ప్రయత్నం చేశారన్నారు. వైఎస్సార్ చేయూత ద్వారా 45ఏళ్ళు దాటిన మహిళలకు ప్రతి యేటా రూ.18750లు మమిళల ఖాతాల్లో వేశారన్నారు. ఈ పథకం ద్వారా 50లక్షల మంది మహిళలు లబ్ధిపొందారన్నారు. డ్వాక్రా రుణాల మాఫీ, సున్నా వడ్డి రుణాలు, అమ్మఒడి వంటి పథకాల ద్వారా వేలాది కోట్ల రూపాయలను మహిళల బ్యాంక్ ఖాతాలకు జమచేశారని గుర్తు చేశారు. మహిళలకు వివిధ పదవుల్లో 50శాతం అవకాశాలు కల్పించారని, నామినేటెడ్ పదవుల్లోను పెద్దఎత్తున అవకాశాలు కల్పించారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడువి మాటలు తప్ప చేతలు ఉండవన్నారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం వచ్చి రెండేళ్ళు గడుస్తున్న మహిళలకు చేసింది ఏమీ లేదన్నారు. తల్లికి వందనం పేరు చెప్పి బిసి,ఎస్సీ, ఎస్టీలకు కోతపెట్టి వారి ఖాతాల్లో రూ.7వేలు, రూ.9వేలు మాత్రమే వేశారని ఆరోపించారు. ఈ పథకాన్ని ఒక ఏడాది పూర్తిగా ఎత్తేశారన్నారు. టిడ్కో ఇళ్ళను రెండేళ్ళలో పూర్తి చేయలేదన్నారు. తమ హయాంలో ప్రారంభించిన జగనన్న కాలనీలలో ఇళ్ళను పూర్తిచేయకుండా గాలి కొదిలేశారన్నారు. తమ ప్రభుత్వంలో వేలాది మంది మహిళలకు పట్టాలను అందజేశామని, ప్రభుత్వం మారినంత మాత్రాన ఎందుకు ఆ పట్టాలను లబ్ధిదారులకు అందించడం లేదని, స్థలాలను ఎందుకు అప్పగించరని ప్రశ్నించారు. వందల కోట్ల రూపాయలు పెట్టి కొనుగోలు చేసిన స్థలాలను ప్రభుత్వాలు మారినంత మాత్రన పట్టాలు ఇవ్వకుండా పక్కన పెట్టేస్తారా అని ప్రశ్నించారు. 4, 5లక్షల రూపాయలు విలువ చేసే స్థలాలని తమ హయాంలో అందించామన్నారు. మా ప్రభుత్వం వస్తే 3 సెంట్లు స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారని రెండేళ్ళు గడిచినా ఆ ఊసే లేదన్నారు. టిడ్కో ఇళ్ళ కోసం వేలాది మంది కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారన్నారు. ప్రభుత్వం పేర్లు, రంగులు మార్చుకున్నా పర్వాలేదని, లబ్ధిదారుకుల ఇళ్ళ స్థలాలు, ఇళ్ళు కట్టించి ఇవ్వాలన్నారు. జగనన్న కాలనీలలో సౌకర్యాలు కల్పించాలన్నారు. రాజమండ్రి రైల్వే స్టేషన్ అభివద్ధికి భారత్ అమత పథకంలో మంజూరు చేయించామని రెండేళ్ళు గడిచినా దీని అభివద్ధిని పట్టించుకోవడం లేదన్నారు. రైల్వే స్టేషన్ అభివద్ధికి రూ.270 కోట్లతో డిజైన్‌లు కూడా వేయించామని, ప్రధాని మోదీ వర్చ్యువల్‌గా శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. బొమ్మూరు, దివాన్ చెరువుతో సహా నాలుగు ఫ్లైఓవర్ బ్రిడ్జిలతో పాటు ఔటర్ రింగ్ రోడ్డును కూడా మంజురు చేయించామని వాటిని ఈ ప్రభుత్వం వచ్చి రెండేళు ్ళ గడిచినా పట్టించుకోవడం లేదన్నారు. బొమ్మూరు ఫ్లైఓవర్ బ్రిడ్జిని రద్దు చేసేశారన్నారు. ఇప్పుడు నిర్మిస్తున్న దివాన్ చెరువు ఫ్లైఓవర్ నిర్మాణం మా ఘనతే అన్నారు. మోరంపూడి ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద ఇవిఎం ఎమ్మెల్యే పెద్దపెద్ద ఫ్లెక్సీలు పెట్టుకోవడం తప్ప, సర్వీసు రోడ్డు వేయించలేకపోయారన్నారు. ఇసుక, మద్యం, కబ్జాలతో ఇవిఎం ఎమ్మెల్యే దోచుకోవడం తప్ప అభివద్ధిపట్ల ఆయనకు దష్టి లేదన్నారు. కోటిలింగాల ఘాట్ వద్ద నుండి హితకారిణి చైర్మన్‌ను పెట్టి ఇసుకను దోచుకుంటున్నారని ఆరోపించారు. ఇసుక రవాణా వల్ల ఇబ్బందులు పడుతున్నామని మల్లయ్యపేట ప్రజలు పెద్దఎత్తున కలెక్టర్ వద్దకు వెళ్ళి ఫిర్యాదు చేశారన్నారు. నది గర్భంలో యదేచ్ఛగా డ్రెడ్జింగ్ చేస్తున్నారని అన్నారు. రెండేళ్ళుగా సర్వీస్ రోడ్డులు వేయని ఇవిఎం ఎమ్మెల్యే ఫ్లెక్సీలపై పేడ కొట్టాలని మండిపడ్డారు. రూరల్ ఎమ్మెల్యే, సిటీ ఎమ్మెల్యే, ఎంపిలు బాధ్యత తీసుకుని సర్వీస్‌రోడ్డులు వేయాలన్నారు. రివర్ ఫ్రంట్‌కు రూ.88 కోట్లు, ఎయిర్‌పోర్టుకు రూ.340 కోట్లు నిధులు తీసుకువచ్చిది కూడా తానేనన్నారు.

**యువతకు ఉపాధి కోసం 18న జాబ్‌మేళా**

**నిరుద్యోగ రహిత రాజమండ్రి నా లక్ష్యం**

**మార్గాని భరత్ జాబ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్నాం**

యువతకు ఉపాది కల్పించే లక్ష్యంతో ఈనెల 18వ తేదీ శనివారం స్థానిక మార్గాని ఎస్టేట్‌లో జాబ్‌మేళా నిర్వహిస్తునట్లు మాజీ ఎంపి భరత్ రామ్ తెలిపారు. గత జనవరిలో మంజీర హోటల్‌లో మెగా జాబ్‌మేళా నిర్వహించి వేలాది మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించామన్నారు. నిరుద్యగ రహిత రాజమండ్రి నా లక్ష్యమని ఆ దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. మార్గాని భరత్ జాబ్ సెంటర్‌ను ప్రారంభించి ప్రతి ఏటా జాబ్‌మేళాలు నిర్వహించడం ద్వారా కనీసం 2,3వేల మంది నిరుద్యోగులకు ఏటా ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ప్రయత్నిస్తామన్నారు. ఎంఎన్‌సి కంపెనీలతో తనకు ఉన్న పరిచయాన్ని ఉపయోగించుకుని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశం కల్పించడానికి కషి చేస్తామన్నారు. శనివారం నిర్వహించే జాబ్ మేళాకు బ్యాంకింగ్, ఐటి, ఉత్పత్తి రంగాలకు చెందిన కంపెనీలు హాజరవుతాయన్నారు. రాజమహేంద్రవరం పార్లమెంట్ పరిధిలోని నిరుద్యోగులు హాజరయ్యి, జాబ్‌మేళాను సద్వియోగం చేసుకోవాలని కోరారు. విలేకరుల సమావేశంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి (పార్లమెంట్) వాసంశెట్టి గంగాధరరావు, నాయకులు దాసి వెంకట్రావు, పోలు విజయలక్ష్మి, సంకిస భవానీ ప్రియ, మార్తి లక్ష్మి, మార్తి నాగేశ్వరరావు, తిరగటి దుర్గా, గారా చంటిబాబు, సప్పా వెంకటరమణ, బిల్డర్ చిన్న, రొక్క త్రినాధ్, నల్లా రామాంజనేయులు, ఆరే చిన్ని, రేగుళ్ళ బాలి శ్రీధర్, వట్టికూటి కష్ణవేణి, కే అనురాధ, గౌరీ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలలో 'ఫ్యామిలీ అడాప్షన్ ప్రోగ్రాం' విజయవంతం




**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 17:** ప్రభుత్వ వైద్య కళాశాల, రాజమహేంద్రవరం లో మొదటి సంవత్సరం వీదీదూ విద్యార్థులచే నిర్వహించిన కుటుంబ దత్తత కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.వి. శివప్రసాద్ ఆదేశాల మేరకు, కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డా. వి.వి. దుర్గ ప్రసాద్ దిశానిర్దేశంలో విజయవంతంగా నిర్వహించినట్లు జి జి హెచ్ వర్గాలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. ఈ కార్యక్రమం లాలాచెరువు పరిధిలోని చౌడేశ్వర నగర్ మరియు వాంబే కాలనీ ప్రాంతాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్థానిక కుటుంబాలను సందర్శించి, వారి ఆరోగ్య పరిస్థితులు, జీవన విధానం, పోషకాహారం, పారిశుద్ధ్యం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రజారోగ్యంపై చైతన్యం పెంపొందించడం, ప్రాథమిక ఆరోగ్య సేవలకు ప్రజలను దగ్గర చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంగా నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు సమాజంతో మమేకం అవ్వడం, ఫీల్డ్ స్థాయిలో ప్రాక్టికల్ అనుభవం పొందడం, ప్రజారోగ్య సమస్యలను అర్థం చేసుకోవడం వంటి ప్రయోజనాలు కలుగుతున్నాయి. అదేవిధంగా భావ వినిమయం లో భాగంగా మాట్లాడటం, వినడం, రాయడం, బాడీ లాంగ్వేజ్ వంటి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే అవకాశం కలుగుతోందని పేర్కొన్నారు. స్థానిక ప్రజలు ఈ కార్యక్రమానికి సానుకూలంగా స్పందించి, విద్యార్థుల నైపుణ్యాల అభివృద్ధికి సహకరించారు. ఈ కార్యక్రమానికి సాంకేతిక మార్గదర్శకత్వాన్ని నోడల్ ఆఫీసర్ డా. ఆర్. సురేంద్రబాబు అందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా. దీప్తి, డా. ప్రశాంత్, సీనియర్ రెసిడెంట్లు, సిబ్బంది, డా. శిరీష (వైద్యాధికారి, అద్దేపల్లి కాలనీ - నారాయణపురం), సంబంధిత ప్రాంత ఆశా కార్యకర్తలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నన్నయలో 20 వసంతాల వేడుకల సందడి

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 17:** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో 20 వసంతాల సందర్భంగా నిర్వహిస్తున్న 20 వేడుకలతో ప్రాంగణంలో సందడి వాతావరణం నెలకొంది. శుక్రవారం ఉదయం భూమి బిడ్డ భవిష్యత్తు కార్యక్రమాన్ని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ ప్రారంభించారు. విశ్వవిద్యాలయం చుట్టుపక్కల 20 గ్రామాల నుండి వచ్చిన చిన్నారులతో కలిసి వీసీ మొక్కలు నాటారు. దీనికి సంబంధించిన వివరాలను ఆమె తెలియజేస్తూ విశ్వవిద్యాలయం చుట్టుపక్కల 20 గ్రామాల నుండి 20 మంది చిన్నారులు మట్టి కుండలో మట్టిని తీసుకువచ్చి, ఆ మట్టిని కలిపి విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఒక మొక్కను నాటామని అన్నారు. కలిపిన ఆ మట్టి మిశ్రమాన్ని చిన్నారులకు కుండల్లో ఇచ్చి తమ తమ ఇండ్ల వద్ద ఒక మొక్కను నాటాలని సూచించారు. "భిన్న మార్గాలు ఒకే గమ్యం" అనే థీమ్ లో భాగంగా సైన్స్ అండ్ టెక్నాలజీ, భారతీయ సంస్కృతిక సంబంధించిన వేషధారణలతో విద్యార్థిలు తమ వస్తువులను మార్చుకొని విద్యార్థులకు అన్ని అంశాలపై అవగాహన ఉండాలని తెలియజేశారు. "వెతుకు వెలుగు వేడుక" అనే అంశం లో భాగంగా విశ్వవిద్యాలయ ఆవరణంలో నుండి జ్ఞానానికి నిదర్శనమైన ఆకాశదీపాలను వదిలారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కె.వి.స్వామి, ప్రోగ్రామ్ కన్వీనర్స్ డా.పి. వెంకటేశ్వరరావు, ఆచార్య పి. ఉమామహేశ్వరిదేవి, డా.ఎన్.సజనారాజ్, డా.బి.కెజియారాణి, ఆచార్య డి. కళ్యాణి మరియు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.





శ్రీ లక్ష్మీ కుబేర సుదర్శన హోమంతో

## దుష్ట శక్తులను పారద్రోలవచ్చు

### -దేశంలోనే తొలిసారిగా వాహనంతో కూడుకున్న మహాలక్ష్మి హోమం

రాజమహేంద్రవరం,ఏప్రిల్ 17: పంచ పర్వములలో మహా పర్వమైనటువంటి అమావాస్య రోజున శ్రీ వెంకటేశ్వర ఆనం కళాకేంద్రం ప్రాంగణంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద శుక్రవారం దర్శ (అమావాస్య) ప్రయుక్త శ్రీ లక్ష్మీ కుబేర సుదర్శన హోమం జరిగింది. భారతదేశంలోని మొట్టమొదటిసారిగా వాహనంతో కూడుకున్న మహాలక్ష్మి హోమం జరగడంతో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. బ్రహ్మశ్రీ బోడెం నాగ సత్య రవికుమార్ శర్మ ఆధ్వర్యంలో పండిత పురోహితుల చేతుల మీదుగా ఈ కార్యక్రమం వైభవంగా జరిగింది. దర్శ (అమావాస్య) రోజున చేసే శ్రీ లక్ష్మీ కుబేర సుదర్శన హోమం చాలా పవిత్రమైనదని, ఈ హోమం వలన శాంతి, దోష నివారణతో పాటు ధన సంపద కూడా కలుగుతుందని రవికుమార్ శర్మ తెలిపారు.సుదర్శన శక్తి దుష్ట శక్తులను తొలగిస్తుందని, ఇంట్లో శాంతి, పాజిటివ్ ఎనర్జీ పెరుగుతుందన్నారు.కుటుంబంలో కలహాలు తగ్గుతాయని,

సుఖశాంతులు పెరుగుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు,ఉమా మార్కండేయ లలితా మండలి మహిళలు, మాజీ కార్పొరేటర్ వాకచర్ల కృష్ణ పాల్గొన్నారు.

# వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వాసంశెట్టికి మార్గాని భరత్ అభినందనలు..

## -వైసిపి బలోపేతానికి కష్టపడి పనిచేస్తానని వెల్లడి




**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 17:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన సీనియర్ కార్మిక నాయకుడు వాసంశెట్టి గంగాధర రావుకి స్థానిక మార్గాని ఎస్టేట్స్‌లోని వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో రాజమహేంద్రవరం మాజీ ఎంపీ, వైసిపి జాతీయ అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ నియామక ఉత్తర్వులు అందచేసారు. ఈ సందర్భంగా మార్గాని భరత్ వాసంశెట్టికి అభినందనలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న వాసంశెట్టి గంగాధరరావు తన తండ్రి మార్గాని నాగేశ్వరరావుకి సమకాలీకులుగా ఉన్నారన్నారు. ఆయన అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని వైసిపిలో రాష్ట్ర కార్యదర్శిగా నియమించాలని మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి సిఫారసు చేస్తే ఆయన వెంటనే ఉత్తర్వులు విడుదల చేసారన్నారు. రాజమండ్రి పార్లమెంట్ పరిధిలో వాసంశెట్టి గంగాధరరావు సేవలను వినియోగించుకుని వైసిపిని మరింత బలోపేతం చేసేందుకు పనిచేస్తామన్నారు. వాసంశెట్టి గంగాధరరావు మాట్లాడుతూ 1984 నుంచి కార్మిక నేపథ్యంలో రాజకీయాల్లో పనిచేస్తున్నానని తెలిపారు. మాజీ ఎంపీ మార్గాని భరత్ ప్రతీ విషయంలోనూ మంచి ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్సహించారని కృతజ్ఞతలు తెలిపారు. ఇంత మంచి పదవి ఇంత వరకు తనకు రాలేదని భరత్ పట్టుబట్టి రాష్ట్ర కార్యదర్శిగా నియమించారని పేర్కొన్నారు. ఇంత ముఖ్య బాధ్యతలు అప్పగించిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్‌కు రుణపడి ఉంటానని, పార్టీ బలోపేతానికి తనకు ఉన్న అనుభవాన్ని, కార్యదక్షతను ఉపయోగించి పనిచేస్తానని తెలిపారు. ఇకపై పూర్తిస్థాయిలో పార్టీ కార్యకలాపాల్లో పాల్గొంటానని, భరత్ రామ్ ఆదేశాల మేరకు వైసిపి కార్యకర్తకు ఎక్కడ ఏ కష్టం వచ్చినా అండగా నిలబడతానని భరోసా ఇచ్చారు. తనపై నమ్మకం ఉంచిన జగన్‌కు, భరత్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఇదే సందర్భంగా కేక్ కట్ సంబరాలు నిర్వహించారు.

**మాజీ ఎంపీ మార్గాని భరత్ ను కలిసిన సాధిక్ హుస్సేన్**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ లీగల్సెల్ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన రాజమండ్రి సిటీ కి చెందిన ఎస్ ఎం సాదిక్ హుస్సేన్ మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ను పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన సాదిక్ హుస్సేన్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దాసి వెంకట్రావు, మార్తి లక్ష్మి, పోలు విజయలక్ష్మి, సంకిస భవానీప్రియ, బిల్డర్ చిన్న, రొక్కం త్రినాధ్, ఆరే చిన్ని, తిరగటి దుర్గ, మార్తి నాగేశ్వరరావు, సప్పా ఆదినారాయణ, శంకర్, కె.అనూరాధ, కృష్ణవేణి, తో పాటు రాజమండ్రి ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు, కార్మికులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# కంబాల సీఎండీ లే అవుట్ లో సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి





**గోకవరం (మనసులో మాట), ఏప్రిల్ 17 :**గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ లే అవుట్ వద్ద శుక్రవారం విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షుడు, భారతీయ జనతా పార్టీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు ఆదేశాల మేరకు రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను సభ్యులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బత్తుల నానాజీ, ఉంగరాల మణిరత్నం, పెద్దాడ వెంకన్న దొర, తాటికొండ సురేష్, మళ్ల అదిశేషు, గౌతమ్, సోషల్ మీడియా కన్వీనర్ మణికంత, నెల్లి శ్రీను, మంగ రౌతు పద్దరాజు, రాజు, దుర్గారావు, రామసేన సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

## - ఫైర్ ఆఫీసర్ రామకృష్ణరాజు

**పిఠాపురం, (మనసులో మాట) ఏప్రిల్ 17:** అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా పిఠాపురంలోని ఆర్చిడ్ గ్లోబల్ స్కూల్‌లో శుక్రవారం విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన సదస్సు, మాక్ డ్రిల్ నిర్వహించారు. పిఠాపురం అగ్నిమాపక అధికారి రామకృష్ణరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు భద్రతా నియమాలపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు.



**మాక్ డ్రిల్‌తో ప్రత్యక్ష అవగాహన**

ప్రమాదం సంభవించినప్పుడు తనని తాను కాపాడుకుంటూ, ఇతరులను ఎలా రక్షించాలో విద్యార్థులకు ప్రాక్టికల్‌గా వివరించారు. ప్రమాద సమయంలో అనుసరించాల్సిన మార్గాలు, సమాచారాన్ని చేరవేయడం వంటి అంశాలపై విద్యార్థుల చేత డెమో చేయించారు. గ్యాస్ సిలిండర్లు, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల కలిగే ప్రమాదాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారి వివరించారు. ఈ సందర్భంగా సీఐ రామకృష్ణరాజు మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన అగ్నిమాపక సిబ్బందిని గుర్తుచేసుకుంటూ ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఆస్పత్రులు, అపార్ట్‌మెంట్లు, షాపింగ్ మాళ్లు వంటి జనసమ్మర్ధం ఉన్న చోట అగ్నిమాపక పరికరాలను వాడే విధానంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది ఎల్.ఎఫ్. హరి ప్రసాద్, సురేష్, శ్రీను బాబు, ఆర్చిడ్ గ్లోబల్ స్కూల్ డైరెక్టర్ రఘు కిషోర్ రెడ్డి, అనూష, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## రూపులమ్మ అమ్మ వారికి చీర,సారే సమర్పణ

**ఏలేశ్వరం (మనసులో మాట) ఏప్రిల్ 17..** ఏలేశ్వరం గ్రామ దేవత అయిన రూపులమ్మ అమ్మవారి 136వ జాతర,తీర్థ మహోత్సవం సందర్భంగా సొల్లేటి నరసింహారావు, జ్యోతి దంపతుల ఆధ్వర్యంలో భక్తుల సహాయ సహకారాలతో సుమారు 100 కేజీల సారే, చీరలు శుక్రవారం అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో బాబా, చిన్న, కృష్ణారావురాకేష్, నానిశెట్టి మణికంఠ, సాయిరాం, కిరిటి,వినోద్, బద్రిష్, సిరి ఫుడ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ జిల్లా లో గంజాయి పూర్తిగా నిర్మూలన

**- ఐ జి అశోక్ కుమార్**



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 17..** కాకినాడలో టూ టౌన్ ,రూరల్ ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఏలూరు రేంజ్ ఐ జి అశోక్ కుమార్.ఈ కార్యక్రమంలో ఎస్ పి.బింధు మాధవ్. డి ఎస్ పి.. సి ఐ.. లు పాల్గొన్నారు. ఐ జి అశోక్ కుమార్ మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో గంజాయిని పూర్తిగా నిర్మూలించడం జరిగింది.రాష్ట్రంలో ఎక్కడా గంజాయి సాగులేదు. గంజాయి సాగు చేస్తే కఠిన చర్యలు తప్పవు. గంజాయి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చేది దానిని కూడా అరికట్టడం జరిగింది. మహిళల రక్షణకు పెద్దపీట వేస్తున్నాము ఎక్కడైనా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మహిళలపై అత్యాచారాలు, హత్యాచారాలు జరిగాయో ఆ నిందితులకు కఠినంగా శిక్ష పడే విధంగా తమ పోలీస్ యంత్రాంగం న్యాయస్థానాలలో పూర్తి సాక్ష్యాధారాలు ప్రవేశపెట్టడంతో వారికి శిక్షలు పడ్డాయి. గంజాయి ఇతర మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై ప్రజలలో అవగాహన కల్పిస్తున్నము. అన్ని ప్రధాన కూడలి వద్ద సి సి కెమెరా లు.. ఏర్పాటు చేస్తున్నాము. షాపులు వద్ద ఇంటి వద్ద సి సి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి పోలీస్ ప్రజలకు అవగాహనా కల్పిస్తున్నారు.

## నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

**కాజులూరు (మనసులో మాట) ఏప్రిల్ 17..** విద్యుత్ సరఫరాలో ఏర్పడుతున్న అంతరాయాలను తొలగించేందుకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని కాకినాడ విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉదయభాస్కర్ తెలిపారు. శుక్రవారం ఆర్యవటం సబ్ స్టేషన్ నందు ఉదయంభాస్కర్ ఒక ప్రకటనలో తెలుపుతూశనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గం"ల వరకు 33/11 కే వీ కాజులూరు సబ్ స్టేషన్ లో గల 11 కే వీ ఫీడర్స్ పరిధి లోని గ్రామాలైన కాజులూరు , ఐతపూడి , తిప్పరాజుపాలెం , ఒంటితాడి గ్రామాలకు సబ్ స్టేషన్ మరమ్మతులు భాగంగా సప్లై నిలిపివేయిదురు కావున విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించవలసిందిగా కోరారు.

# టేం ఆసుపత్రి లో ప్రపంచ హీమోఫీలియా దినోత్సవం

**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 27..** స్థానిక నాగమల్లి తోట వద్ద ఉన్న టీం ఆసుపత్రిలో డా ఆదినారాయణ మరియు డా అడ్డాల సత్యనారాయణ చే హీమోఫీలియా పై ప్రజలకు అవగాహన కల్పించారు. గుండె వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ ఆదినారాయణ మాట్లాడుతూ "హీమోఫీలియా దినోత్సవం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 17న నిర్వహించబడుతుందని , ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యం సామాన్య ప్రజలలో ఈ వ్యాధి పట్ల అవగాహన కల్పించడం , అలాగే సరైన సమయంలో వ్యాధిని గుర్తించి ప్రాణాపాయం కలగకుండా చూడటం అని , హీమోఫీలియా అనేది సాధారణంగా పురుషులలో ఎక్కువగా కనిపిస్తుందని, సరైన జాగ్రత్తలు మరియు వైద్యుల పర్యవేక్షణ ఉంటే, ఈ వ్యాధి ఉన్నవారు కూడా సాధారణ జీవితాన్ని గడపవచ్చని, హీమోఫీలియా అనేది ఒక జన్యుపరమైన రక్త రుగ్మత అని, ఈ వ్యాధి ఉన్నవారిలో రక్తం గడ్డకట్టడానికి అవసరమైన



'క్లాటింగ్ ఫ్యాక్టర్స్' లోపించడం వలన చిన్న గాయమైనా సరే, రక్తం త్వరగా ఆగకుండా ఎక్కువగా ప్రవిస్తుందని, 'వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ హీమోఫీలియా' వ్యవస్థాపకుడు ఫ్రాంక్ ష్నాబెల్ పుట్టినరోజు సందర్భంగా ఏప్రిల్ 17ను ఈ దినోత్సవంగా జరుపుకుంటారని అన్నారు. దంత వైద్య నిపుణులు డా అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ చిన్న దెబ్బ తగిలినా ఆగకుండా రక్తం కారడం, కీళ్లలో విపరీతమైన నొప్పి (అంతర్గత రక్తస్రావం వల్ల) , చిగుళ్ల నుండి రక్తం రావడం, కారణం లేకుండానే ఒంటిపై నీలి మచ్చలు రావడం హీమోఫీలియా లక్షణాలని, దీనికి పూర్తిస్థాయి నివారణ లేదని, కానీ 'క్లాటింగ్ ఫ్యాక్టర్' ఇంజెక్షన్ల ద్వారా దీనిని నియంత్రించవచ్చని అన్నారు. ఇందులో ప్రధానంగా రెండు రకాలుంటాని, హీమోఫీలియా-ఊ ఇది 'ఫ్యాక్టర్ ఎ××× ' లోపం వల్ల వస్తుందని, హీమోఫీలియా దీ ఇది 'శ్రీఫ్యాక్టర్ ×ఠ లోపం వల్ల వస్తుందని , దీనిని 'క్రిస్మస్ వ్యాధి' అని కూడా పిలుస్తారని , రక్త పరీక్షల ద్వారా శరీరంలో రక్తం గడ్డకట్టే కారకాలు ఎంత స్థాయిలో ఉన్నాయో తెలుసుకుంటారని, అందువల్ల హీమోఫీలియా ఉన్న వారు దెబ్బలు తగిలే అవకాశం ఉన్న క్రీడలకు (ఉదా: ఫుట్‌బాల్, బాక్సింగ్) దూరంగా ఉండాలని, రక్తాన్ని పలచబరిచే మందులు (ఉదా: ఆస్పిరిన్) వాడకూడదని, దంతాల (చిగుళ్ల)ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## కరెంట్ షాక్‌తో మృతి చెందిన బిరిసి రాజు కుటుంబానికి...

# సప్తై కంపెనీ సౌండ్ యూనియన్ నుంచి ఆర్థిక సహాయం

**ఏలేశ్వరం (మనసులో మాట) ఏప్రిల్ 17,** కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం ఎర్రవరం గ్రామానికి చెందిన బిరిసి రాజు ఇటీవల కరెంట్ షాక్‌కు గురై దుర్మరణం చెందడం స్థానికంగా ఎంతో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ నేపథ్యంలో ఆయన పెద్దకర్మ కార్యక్రమం 16వ తేదిన గురువారం నిర్వహించారు .ఈ కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకుని ఏలేశ్వరం మండలం సప్తై కంపెనీలు, సౌండ్ అసోసియేషన్ పిలుపు మేరకు



జిల్లాలోని వివిధ మండలాల సప్తై కంపెనీ సౌండ్ సిస్టమ్ ఓనర్లు కలిసి రాజు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఏలేశ్వరం మండలం నుంచి రూ.25 వేల రూపాయలు గొల్లప్రోలు మండలం నుంచి రూ.25,వేల రూపాయలు , కాకినాడ యూనియన్ నుంచి రూ.10 వేల రూపాయలు అందజేయగా, సామర్లకోట, కాకినాడ, గండేపల్లి, జగ్గంపేట, తాళ్లరేవు, కాజులూరు, తొండంగి, పిఠాపురం, బిక్కవోలు, పెద్దాపురం మండలాల సభ్యులు కలిసి రూ.33,500 రూపాయలను సహాయంగా అందించారు.

ఈ ఆర్థిక సహాయాన్ని రాజు కుటుంబ సభ్యులకు అంద చేసారు. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం మండల సప్తై కంపెనీ సౌండ్ యూనియన్ అధ్యక్షుడు గూడవల్లి అర్జునరావు, ఉపాధ్యక్షుడు కోన బాబు, కార్యదర్శి గూడుపు కృష్ణ, ఖజాంచి బస్తా దుర్గబాబు, వివిధ మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, ఇలాంటి విషాద సమయంలో అందరూ కలసి బాధిత కుటుంబానికి అండగా నిలవడం మానవత్వానికి నిదర్శనమని తెలిపారు.

# జ్యోతుల, శ్రీనివాస బాబాలకు సన్మానం

**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 17..** రాష్ట్ర టీడీపీ కమిటీలో రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యుడిగా నియమితులైన జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూను కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస బాబా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.



జ్యోతుల నెహ్రూ మాటల్లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు మంత్రి లోకేష్ రాష్ట్ర కమిటీలో నన్ను పొలిట్‌బ్యూరో సభ్యునిగా ఎంపిక చేయడం పట్ల ఎంతో ఆనందంగా ఉంది. వారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు.లోకేష్ బాబు నాకు ఈ గౌరవప్రదమైన బాధ్యతను అప్పగించడం ఎంతో గర్వంగా భావిస్తున్నాను.లోకేష్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీలో యువతకు మరింత ప్రాధాన్యం లభిస్తోంది. యువ నాయకులకు అవకాశాలు విస్తృతంగా లభిస్తున్నాయి.మంత్రి లోకేష్ సామర్థ్యాన్ని గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయనకు జాతీయ వర్కింగ్ కమిటీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించడం అభినందనీయం.పార్టీ కేడర్‌తో పాటు ప్రజలు కూడా లోకేష్ నాయకత్వాన్ని ఆశిస్తున్నారు. మంత్రిగా లోకేష్ సమర్థవంతంగా పనిచేస్తూ మంచి పరిపాలన అందిస్తున్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సరైన సమయంలో లోకేష్ కి బాధ్యతలు ఇవ్వడం వల్ల పార్టీ మరింత బలోపేతం అ వ ు త ు ం ద ని నమ్ముతున్నాను.పొలిట్‌బ్యూరో సభ్యునిగా ఎంపిక కావడం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పక్కనుండి పార్టీ కోసం పనిచేసే అవకాశం లభించడం నా అదృష్టంగా భావిస్తున్నాను. తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం మరింత కృషి చేస్తాను.



## ములికిపల్లి, పొన్నమండ
# రోడ్డు నిర్మాణం చేపట్టాలి
### - జనచైతన్యవేదిక

**రాజోలు ఏప్రిల్ 17 మనసులోమాట:** డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలంలోని ములికిపల్లి నుంచి పొన్నమండ గ్రామం వెళ్లే రోడ్డు పూర్తిగా అధ్వానంగా ఉందని దీని నిర్మాణ పనులు త్వరితగతిన చేపట్టాలని జన చైతన్య వేదిక నాయకులు ఆర్ అండ్ బి అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. పొన్నమండ గ్రామం నుంచి ములికిపల్లి సెంటర్ వరకు ఆర్అండ్ బి రోడ్డు గోతులు పడి అస్తవ్యస్తంగా ఉండడంతో ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాత్రి సమయంలో ప్రయాణం తీవ్ర ఇబ్బందిగా ఉందని వాహనదారులు వాపోతున్నారు. ఈ రహదారిపై గోగన్నమఠం, కాత్రేనిపాడు, మెరకపాలెం గొల్లపాలెం గ్రామాల నుంచి విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు నిత్యం వందల మంది ప్రయాణికులకు జగ్గన్నపేట, రాజోలు, అమలాపురం, రాజమండ్రి పాలకొల్లు వెళ్లాలంటే ఈ రహదారి నుంచి వెళ్లాలి. కోనసీమ జన చైతన్య వేదిక అధ్యక్షులు డాక్టర్ తాడి సత్యనారాయణమూర్తి, సంఘ కార్యదర్శి సి. హెచ్.వెంకటేష్, సభ్యులు బి.రాజేష్, టి. మురళీకృష్ణ, జి. మోహన్ ఆర్ అండ్ బి కార్యాలయ సిబ్బందికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. పొన్నమండ నుండి ములికిపల్లి సెంటర్ వరకు రోడ్డు ప్యాచ్ వర్క్ చేసేందుకు నిధులు మంజూరయ్యాయని, తొందరలో పనులు జరుగుతాయని ఇన్చార్జి డిఈ సురేష్ తెలిపారు.

## భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుంది - కలెక్టర్



**అమలాపురం (మనసులోమాట) ఏప్రిల్ 17..** భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందని వారంతా ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సూచించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పని చేస్తున్న కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోందన్నారు. జిల్లాలోని కార్మికులందరూ తప్పని సరిగా తమ పేర్లను నమోదు చేసుకుని, ఈ ఆర్థిక ప్రయోజనాలను పొందాలని ఆయన కోరారు. పథకాలు మరియు అందుబాటులో ఉన్న ఆర్థిక సాయం గురించి తెలుపు తూ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో నమోదైన కార్మికులకు వివాహ కానుక కింద 20 వేల రూపాయలు, ప్రసూతి ప్రయోజనం కింద 20 వేల రూపాయలు, సహజ మరణానికి 60 వేల రూపాయలు, అంత్యక్రియ లకు 20 వేల రూపాయలు ఆర్థిక ప్రయోజనాలు అందించ బడతాయన్నారు. వయో పరిమితి 18 ఏళ్ల నుండి 60 ఏళ్ల లోపు వయస్సు ఉన్న భవన నిర్మాణ కార్మికులందరూ ఈ పథకానికి అర్హులన్నారు. నమోదు రుసుము క్రింద రిజిస్ట్రేషన్ సమయం లో ఒకేసారి రూ .50 లు మాత్రమే చెల్లించాల్సి ఉంటుందన్నారు. వార్షిక ప్రీమియం పథకం క్రింద కొనసాగడానికి గాను సంవత్స రానికి కేవలం రూ.12 మాత్రమే ప్రీమియం చెల్లిస్తే సరిపోతుందన్నారు. అర్హులైన కార్మికులు తమ సమీపంలోని సహాయ కార్మిక శాఖాధికారి కార్యాలయాన్ని సందర్శించి వెంటనే నమోదు చేసుకోవాలని ఆయన కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

# జగ్గంపేటలో జ్యోతుల నవీన్ జన్మదిన వేడుకలు
## కేక్ కట్ చేసి సంబరాలు - అన్నా క్యాంటీన్ లో పేదలకు ఉచిత అన్నదానం



**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 17..** కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు , జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ 50వ పుట్టినరోజు వేడుకలు జగ్గంపేట నియోజకవర్గంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. జగ్గంపేటలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జీను మణిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్ పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, గెద్దాడ సత్యవేణి, నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షుడు దేవరపల్లి మూర్తి, అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుడు పాలచర్ల నాగేంద్ర చౌదరి హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నా క్యాంటీన్ లో పేదలందరికీ ఉచిత భోజన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గంలో మా యువనేత జ్యోతుల నవీన్ పుట్టినరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా జగ్గంపేటలో ఘనంగా పుట్టినరోజు నిర్వహించామని అన్నారు. తండ్రికి తగ్గ తనయుడిగా నియోజవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి సహకరిస్తూ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, జిల్లాలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చి రెండోసారి జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకుని పార్టీని సమర్థవంతంగా నడిపిస్తున్న ఆయన 100 పుట్టినరోజు చేసుకోవాలని మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆ భగవంతుని ఆశీస్సులు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములకొండ జోగారావు, మండపాక అప్పన్న దొర,పీల మహేష్, బొల్లం రెడ్డి రామకృష్ణ, పోలినాటి ధర్మానందకుమారి శాస్త్రి, సాంబత్తుల చంద్రశేఖర్, య ల్లమిల్లి సీఎం, న క్కిరెడ్డి సూర్యావతి, నలమాటి ఆనంద్ గల్లా శ్రీను, వేలి శెట్టి బుజ్జి, సాంబరపు ప్రసాద్, కోడూరి రమేష్, తుమ్మల కిషోర్, దుర్గపు ప్రకాష్, కాపువరపు ప్రకాశం, వెలిశెట్టి రాంబాబు, అధిక సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నెహ్రూకు శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు అడబాల వెంకటేశ్వరరావు



**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 17..** తెలుగుదేశం పార్టీ అత్యున్నత విభాగమైన పొలిట్ బ్యూరో సభ్యుడిగా జగ్గంపేట ఎమ్మెల్యే తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యుడు జ్యోతుల నెహ్రూను అధిష్టానం నియమించింది. శుక్రవారం రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు అడబాల వెంకటేశ్వరరావు జగంపేట ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జ్యోతుల నెహ్రూ ను పూలమాలలతోనూ శాలువాలతోను, పూల బుకేల తోనూ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన సీనియార్టీ కి దక్కిన గౌరవం అని జగ్గంపేట నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తూ నిత్యం ప్రజా సేవ చేస్తున్న మా నాయకుడికి తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడిగా పార్టీని మరింత బలోపేతం చేయడానికి ఆయన కు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా టిడిపి అధిష్టానానికి జాతీయ టిడిపి అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకి, జాతీయ టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ కి అడబాల వెంకటేశ్వరరావు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షుడు మండపాక అప్పన్న దొర, మాజీ సర్పంచ్ మండపాక వెంకటాచలం మండల టిడిపి కార్యదర్శి మండపాక పాపారావు, ఒంటిమిల్లి పెద్ద కాపు మండపాక వెంకటేశులు, మధుకుర్తి గంగాధర్, నీలం నాగులు, చనిపోయిన నూకరాజు, చిలుబోలు వీరబాబు అడప శంకర్రావు మాగంటి నాని, అధిక సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మర్రివీడు గ్రామంలోభూ రీసర్వేపై గ్రామసభ చేపట్టిన తహసీల్దార్ కే. కుసరాజు




**ఏలేశ్వరం (మనసులో మాట) ఏప్రిల్ 17..** కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం మర్రివీడు గ్రామ పంచాయతీలో భూ రీ సర్వే పై రెవెన్యూ అధికారులు శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాసిల్దార్ కే కుశరాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ఈ గ్రామసభ ద్వారా గ్రామంలో ఉన్న రైతులకు తమ పంట పొలాల హద్దులను తదితర అంశాలను ఈ సర్వేలో పొందుపరచుకోవాలని తెలిపారు. రైతులకు తమ భూముల హద్దులు తదితర అంశాలపై ఉన్న సమస్యలను ఇది సర్వే ద్వారా పరిష్కరించుకోవచ్చని అన్నారు.రీసర్వే అనంతరం ఇప్పటివరకు ఉన్న సర్వేనెంబర్ అనుసంధానంగా ఎల్పిఎం నెంబర్ నమోదు అవుతుందని తెలిపారు ఈ సందర్భంగా నీలి సత్యనారాయణ మాట్లాడుతూ రీ సర్వే ద్వారా రైతులు తమ తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని,రీ సర్వే విభాగాలలో వచ్చిన అధికారులకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సివిల్ సప్లయ్ అధికారి రవి, కూటమి నాయకులు బుజ్జి బాబు, వీఆర్వో లు, సర్వేయర్, పలువురు గ్రామ నాయకులు రైతులు రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు

# మండపేటలో నేడు 5 గంటలపాటు విద్యుత్ సరఫరా నిలిపివేత

**మండపేట (మనసులో మాట ) ఏప్రిల్ 17..** మండపేట పట్టణంలో శనివారం ఉదయం 6 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు వెల్లడించారు. 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని లైన్, సబ్ స్టేషన్ మరమ్మత్తు పనులు, చెట్ల కొమ్మల తొలగింపు కార్యక్రమం కారణంగా ఈ అంతరాయం ఏర్పడనుందని ఎలక్ట్రికల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి మల్లికా తెలిపారు. మారేడుబాక, ఆనంద్ నగర్, పాటిమీద, కేపీ రోడ్డు, బిసి హాస్టల్, సూర్యారావు పేట, తహసీల్దార్ ఆఫీస్ రోడ్డు, గోల్డ్ షాప్ వీధి, తర్వాణిపేట, రాజారత్న రోడ్డు, బ్యాంకు కొలని, ఎంపీడీఓ ఆఫీస్ ఏరియా, బాపూజీ స్కూల్ ఏరియా, హరిజన పేట, న్యూ కాలని, బురుగుంట చెరువు, స్టేట్ బ్యాంక్ స్ట్రీట్, నెలటూరు రోడ్డు, రావుల పేట, కలవపువ్వు సెంటర్, ఏడిద రోడ్డు, గాంధీనగరం, రైతు బజారు రోడ్డు, సైదులపేట, సంగంపుంత రోడ్డు సహా పలు పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోనుంది.

మరమ్మత్తు పనులు త్వరితగతిన పూర్తి చేసి నిర్ణీత సమయానికి సరఫరా పునరుద్ధరిస్తామని అధికారులు పేర్కొన్నారు. ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



# పేదలకు ప్రీతిపాత్రమైన అన్న క్యాంటీన్లు

### ఆర్ఆర్ పేట అన్న క్యాంటీన్ ను తనిఖీ చేసిన ఎమ్మెల్యే బడేటి చంటి

**ఏలూరు, ఏప్రిల్ 17(మనసులో మాట)..** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీ రామారావు ఆశయ సాధనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నడుపుతున్న అన్న క్యాంటీన్లు పేదల కడుపు నింపుతూ వారికి ప్రీతిపాత్రంగా మారాయని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి వ్యాఖ్యానించారు. ఏలూరు రామచంద్రరావు పేట సర్వీసు రిజర్వాయర్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్ ను శుక్రవారం టిడిపి జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి తనిఖీ చేశారు. అక్కడ భోంచేస్తున్న వారిని అడిగి వివరాలు సేకరించారు. ఆహార పదార్థాలు నాణ్యతగా ఉన్నది, లేనిది తెలుసుకున్నారు. అనంతరం కూటమి నాయకులు, ప్రజలతో కలిసి అన్న క్యాంటీన్ లో భోజనం చేశారు. ఆహార పదార్థాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ఈ అన్న క్యాంటీన్ ను ఉదయం 450 మంది, మధ్యాహ్నం పూట 500 మంది, రాత్రి 200 మంది సద్వినియోగం చేసుకుంటున్నారని చెప్పారు. ఆహార పదార్థాల నాణ్యతను తెలుసుకునేందుకే తాను కూడా ఈరోజు అన్న క్యాంటీన్ తనిఖీ చేసి, భోజన పదార్థాలను స్వీకరించినట్లు చెప్పారు. ఇక్కడ సిబ్బంది యోగక్షేమాలను కూడా అడిగి తెలుసుకున్నానని, వారికి మూడు నెలలకు ఒకసారి జీతం ఇస్తున్నట్లు తన దృష్టికి తీసుకువచ్చారని,ఇకపై ప్రతినెల వారికి జీతం అందేలా చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని ఆయన స్పష్టం చేశారు. పార్టీ వ్యవస్థాపకులు, దివంగత ఎన్టీ రామారావు ఆశయాల సాధనకు కృషి చేస్తున్నామని, దానిలో భాగంగానే అన్న క్యాంటీన్లను సమర్థవంతంగా ముందుకు తీసుకు వెళ్తున్నట్లు బడేటి చంటి స్పష్టం చేశారు.

# భవన నిర్మాణ కార్మికులందరూ నమోదు చేసుకోవాలి

### ఐ. ఎఫ్. టీ. యూ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా సహాయ కార్యదర్శి బి. సిద్ధూ

**రామచంద్రపురం (మనసులోమాట) ఏప్రిల్ 17..** ప్రభుత్వం భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికులకు సంక్షేమ పథకాలను తిరిగి మార్చి1,2026 న అమల్లోకి తీసుకువచ్చిన నేపథ్యంలో కార్మికులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐఎఫ్‌టీయూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సహాయ కార్యదర్శి బి సిద్ధూ శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.కార్మిక సంక్షేమ బోర్డులో నమోదు చేసుకున్న కార్మికులకు పలు సంక్షేమ పథకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కార్మికుని కుమార్తెలకు (గరిష్టంగా ఇద్దరు) వివాహానికి రూ.20,000 వివాహ కానుక, మహిళా కార్మికురాలు లేదా కార్మికుని భార్య, కుమార్తెకు మొదటి రెండు కాన్పులకు రూ.20,000 ప్రసూతి సహాయం, సహజ మరణం జరిగిన పక్షంలో నామినీకి రూ.60,000 సహాయం, దహన సంస్కారాల నిమిత్తం రూ.20,000 ఆర్థిక సహాయం అందుతుందని పేర్కొన్నారు. ఈ పథకాల ప్రయోజనాలు పొందాలంటే కార్మికులు తప్పనిసరిగా కార్మిక సంక్షేమ బోర్డులో నమోదు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఇప్పటికే నమోదు చేసుకున్న వారు రెన్యువల్ చేయించుకోవాలని సూచించారు. 18 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు గల భవన నిర్మాణ కార్మికులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుటుంబ సభ్యుల ఆధార్ వివరాలతో సమీప కార్మిక శాఖ కార్యాలయాన్ని సంప్రదించి నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. జిల్లాలోని భవన నిర్మాణ కార్మికులందరూ ముందుకు వచ్చి ఈ సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని సిద్ధు విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల వద్ద ప్రమాదాలకు అవకాశం లేకుండా ప్రత్యేక చర్యలు

### - జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్



**అమలాపురం( మనసులోమాట) ఏప్రిల్ 17:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా గంటి పెదపూడి పాఠశాల వద్ద ఆటలాడుకుంటున్న బాలికపై ప్రమాదవశాత్తు జంతు బొమ్మ మీద పడి చిన్నారి మృతి చెందిన సంఘటన పై జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ప్రత్యేక చర్యలు తీసుకోవడానికి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల వద్ద ఎటువంటి ప్రమాదకరమైన పరిస్థితులు జరగకుండా ఆడిట్ నిర్వహించారు. దీన్లో భాగంగా ముమ్మిడివరం మండలం అనాతవరం ప్రభుత్వ ఉన్న త పాఠశాల ప్రాంగణంలో గత 20 ఏళ్లుగా ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ మరియు విద్యుత్ వైర్లు సమస్యను పరిష్కరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ శుక్ర వారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఇటీవల కాలంలో గన్నవరం పాఠ శాలలో బొమ్మ పడి విద్యార్థిని మరణించడం వంటి పలు సంఘటనలు ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న ప్రమాదాల నేపథ్యంలో జిల్లా వ్యాప్తం గా పాఠశాలల స్థితిగతులు వసతులు పట్ల ఆడిట్ నిర్వహించడం జరిగిందని ఈ ఆడిట్లో పలు ప్రమాదక ర అంశాలు తమ దృష్టికి వచ్చాయని వీటిలో అనా తవరం పాఠశాల కూడా ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ యొక్క పాఠ శాల ప్రాంగణంలో ప్రమా దకరంగా గత 20 ఏళ్లుగా ట్రాన్స్ఫార్మర్ మరియు విద్యుత్ వైర్లు అడ్డంకిగా ఉండడం గమనించి తొల గింపు ప్రక్రియను ఏపీ ఈపీడీ సీఎల్ పర్యవేక్షణ ఇంజనీర్ బి రాజేశ్వరి సారధ్యంలో నిర్వహించినట్లు ఆయన తెలిపారు. పాఠశాలలో 300 మంది విద్యార్థినీ విద్యార్థుల శ్రేయస్సును కోరుతూ ప్రధానోపాధ్యాయురాలు కె రాధ, తల్లి దండ్రుల కమిటీ కూడా ఈ యొక్క అంశా న్ని తమ దృష్టికి తీసుకొచ్చి న నేపద్యం మరియు ట్రా న్స్ఫార్మర్ ఉన్న ప్రాంతంలో వికలాం గుల పునరావాస కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వం ప్రతిపాదించిన మీదట యుద్ధ ప్రాతిపదికన తొలగింపు చర్యలు చేపట్టి ట్రాన్స్ఫార్మర్ పాఠశాల బయటి ప్రాంతానికి మార్పు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ అన్నారు. అదేవి ధంగా ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లను పాఠశాల ప్రాంగణశీ నుండి తొలగించి వేరే ప్రాంతానికి మార్పు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా తక్షణమే స్పందించి తొలగింపు చర్యలు చేపట్టిన జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ కు పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు కే రాధ తల్లిదండ్రుల కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# కాకినాడ ప్రజలకు సురక్షితమైన త్రాగునీటి అందిస్తున్నాం

### - కమిషనర్ సత్యనారాయణ



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 17..** కాకినాడ మహా నగర ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షితమైన త్రాగునీటిని అందించడంలో నగరపాలక సంస్థ కట్టుబడి ఉందని నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ స్పష్టం చేశారు. శు క్రవారం నగరంలోని 36వ డివిజన్‌లో ఆయన కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి వెనుక ప్రాంతంలో పర్యటించి పారిశు ద్ధ్య నిర్వహణతో పాటు త్రాగునీటి సరఫరా పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ నేరుగా ప్రజల ఇళ్లకు వెళ్లి, కార్పొరేషన్ ద్వారా అందిస్తున్న త్రాగునీటి నాణ్యతను పరిశీలించారు. నీటి సాంద్రత, స్వచ్ఛత వంటి అంశాలను తనిఖీ చేస్తూ, నగరపాలక సంస్థ అందిస్తున్న నీరు సురక్షితమైందని ప్రజలకు వివరించారు. త్రాగునీటి విషయంలో ఎటువంటి సందేహాలు ఉంటే వెంటనే అధికారులకు తెలియజేయాలని సూచించారు. అలాగే నగరాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచేందుకు చేపడుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలపై కూడా కమిషనర్ దృష్టి సారించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ కమిషనర్ ఎన్ వి వి సత్యనారాయణ మాట్లాడుతూ కాకినాడను క్లిన్ సిటీగా తీర్చిదిద్దడం చేస్తున్న ప్రయత్నాలకు ప్రజలు కూడా సహకరించాలన్నారు ఈ పరిశీలన కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీచరణ్, ఇఇ కనకరావు, అర్జున్, డిఇలు ఆదినారాయణ, లక్ష్మీనారాయణ, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాల నివారణ చర్యలపై అవగాహన



**పి గన్నవరం 17 మనసులో మాట ..** అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మామిడికుదురు మండలం పరిధిలోని పలు విద్యాసంస్థల్లో విద్యార్థులకు అగ్నిమాపక అధికారులు శుక్రవారం అవగాహన కల్పించారు రాజోలు అగ్నిమాపక కేంద్రం ఇన్చార్జ్ అధికారి కె ఎన్ వి రమణ ఆధ్వర్యంలో ఎడ్యుకేర్, దీప్తి స్కూల్ తో పాటు వేరా జూనియర్ కళాశాలలో ప్రమాదాల నివారణ చర్యలు ప్రకృతి వైపరీత్యాలు జరిగే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులను చైతన్యవంతులను చేశారు మంటల వ్యాప్తి చెందిన సమయంలో వాటిని అదుపు చేసేందుకు విద్యార్థులు తమ వంతుగా ఏ విధంగా వివరించాలో ప్రయోగాత్మకంగా వివరించారు ఈ కార్యక్రమంలో అగ్నిమాపక అధికారులు విద్యార్థులు తదితరులుదపాల్గొన్నారు

# ఈనెల 20న అడ్డతీగల వారపు సంత బహిరంగ వేలం




**రంపచోడవరం మనసులో మాట ఏప్రిల్ 17..** పోలవరం జిల్లా అడ్డతీగల మండలం అడ్డతీగల గ్రామపంచాయతీ వారపు సంత రోజు వారి ఆసీలు వసూళ్లపై ఈ నెల 20న ఉదయం 11 గంటలకు అడ్డతీగల పంచాయతీ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు అడ్డతీగల గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి అలాగే అడ్డతీగల ఎంపీడీవో ఏవివి కుమార్ తెలిపారు. గత నెల 30న ఆఫీసుల్లో ఆసీలు వసూలు గడువు ముగియడంతో మరల ఈనెల 20న ఆసీలు వసూలు కోసం పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ ప్రత్యేక అధికారి సమక్షంలో 2026 27 సంవత్సరానికి గాను ఈ వేలం నిర్వహించనున్నట్లు అడ్డతీగల ఎంపీడీవో ఏవి వి కుమార్ తెలియజేశారు. ఈ వేలంపాటలో పాల్గొనేవారు స్థానిక గిరిజనులై ఉండాలని అలాగే ముందుగా 5000 రూపాయలు ధరావత్తు చెల్లించి వేలంలో పాల్గొనాలని పంచాయతీ ప్రత్యేక అధికారి అలాగే అడ్డతీగల ఎంపీడీవో ఏవివి కుమార్ తెలిపారు.



## ములగపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించిన డీఈఓ రమేష్

**రౌతులపూడి, (మనసులో మాట) ఏప్రియల్ 17..** మండలంలోని ములగపూడిలోఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ పరిశీలించారు. అనంతరం 9వ తరగతి బ్రిడ్జ్ కోర్స్ జరిగే విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈఓ రమేష్ విద్యార్థులతో కొంత సేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థికి క్రమశిక్షణ చాలా అవసరమని విద్యార్థి స్థాయి నుండి క్రమశిక్షణ అలవర్చుకుంటే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని ఆయన తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులకు తగు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి గాడి కొండబాబు, కోటనందూరు మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్, ములగపూడి జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

### వాడపల్లి ఆలయ అన్నదాన పథకానికి

## రూ.80 వేలు విరాళం



**కొత్తపేట(మనసులో మాట) ఏప్రిల్ 17..** ఏడువారాల వెంకన్నగా పేరుపొందున కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి రావులపాలెం మండలం పొడగట్లపల్లి గ్రామానికి చెందిన కుంచనపల్లి వీర వెంకట సూర్య నారాయణ, దంపతులు రూ,81,116 విరాళాన్ని ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు కు అందజేశారు దాతలకు స్వామివారి ప్రత్యేక దర్శనం,, వేద ఆశీర్వచనం, తీర్థప్రసాదాలు స్వామి చిత్రపటం అందజేశారు.

## కోనసీమ తిరుమల వాడపల్లి వెంకన్న దర్శించిన తణుకు ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ



**కొత్తపేట (మనసులో మాట )ఏప్రిల్ 17..** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామిని శుక్రవారం ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ దంపతులు దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం చేయించారు. వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాలు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. అలాగే ఈ నెల 18 శనివారం నుండి 22 బుధవారం వరకు రామానుజాళ్వార్ తిరు నక్షత్రం ఐదు రోజులపాటు జరుగునని తెలిపారు.

# ప్రతి నీటి బొట్టు భావి తరాలకు ఆయువు పట్టు

### - జల సంరక్షణ ఉద్యమంలో భాగస్వాములవుదాం

**ఎటపాక ( మనసులో మాట) ఏప్రిల్ 17:** పోలవరం జిల్లాఎటపాక మండలం సీతాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జల్ పక్వాడా కార్యక్రమాన్ని ఎంఈఓ 2. బాబురావు సూచనల మేరకు ఇంచార్జ్ ఉపాధ్యాయిని సునీత ఆధ్వర్యంలో శు క్రవారం నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా శ్రీదేవి, సునీత మాట్లాడుతూ వేసవిలో నీటి




వృథా అరికట్టాలని, తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కొన్ని ప్రాంతాల్లో చుక్క నీరు దొరక్క నానా అవస్థలు పడుతున్నారని గుర్తుచేశారు. అందుకే కేంద్ర ప్రభుత్వం జల్ పక్వాడా కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవత్, వెంకటేశ్వర్లు, రవి నాయక్, శాంతి కుమారి, వెంకటేష్, సలోమి, లక్ష్మణ రావు, అక్షయ్, సత్తిపండు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల పనులను ఫీల్డ్ లోకి వెళ్లి పరిశీలించిన ఎంపీడీవో

**రంపచోడవరం మనసులో మాట ఏప్రిల్ 17..** పోలవరం జిల్లా అడ్డతీగల మండలం తుంగమడుగులు పంచాయతీ గండి వీధిలో ఉపాధి కూలీలతో నిర్మాణ పనులు చేపట్టిన వాటర్ ట్యాంక్ పనులను ఎంపీడీవో ఏవివి కుమార్ ఫీల్డ్ లోకి వెళ్లి ఉపాధి కూలీలు చేస్తున్న పనులను పరిశీలించారు. అలాగే రాయపల్లిలో జరుగుతున్న పెద్ద చెరువు పనులను కూడా ఎంపీడీవో ఏవి కుమార్ పరిశీలించారు. ఉపాధి కూలీలకు ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా చూడాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. అలాగే ఎండలు ఎక్కువగా ఉన్న దృశ్యా ఉపాధి కూలీలకు మంచినీళ్లు అందుబాటులో ఉండేలాగా తగు చర్యలు చేపట్టాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు ఆదేశించారు.




**ఉపాధి హామీ పనులను బాయ్ కట్ చేసిన డొక్కాపాలెం గ్రామస్తులు ..**

అడ్డతీగల పంచాయతీ డొక్కాపాలెం గ్రామస్తులు వారు గత 45 రోజులుగా చేసిన కూలి డబ్బులు వారి బ్యాంక్ అకౌంట్ లో జమ కాకపోవడంతో వాటికి నిరసనగా 45 రోజులు పాటు కూలి డబ్బులు రాకపోతే ఎలా బ్రతికేదని అధికారులు అది గమనించవలసిన విషయమని డొక్కాపాలెం గ్రామానికి చెందిన గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే పశువులు దాహార్తి తీర్చే నీళ్ల తొట్టెల కోసం తాము పెట్టిన పెట్టుబడి ఇప్పటికి మంజూరు కాలేదని అప్పు చేసిన డబ్బులకు వడ్డీలు కట్టలేక పోతున్నామని డొక్క పాలెం గ్రామానికి చెందిన సత్తిరెడ్డి ఆందోళన వ్యక్తం చేశాడు. ఇకనైనా అధికారులు స్పందించి తాము చేసిన పనులకు డబ్బులు పడేలా చర్యలు తీసుకోవాలని అలాగే నీళ్ల తొట్టెలకు పెట్టిన డబ్బులు మంజూరు అయ్యేలా చూడాలని డొక్క పాలెం అనిగేరు గ్రామాలకు చెందిన గిరిజనులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# శనివారం ఆకాశంలో ఓ అద్భుతం ప్రారంభం కాబోతోంది

**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 17..** ఓ అరుదైన తోకచుక్క భూమి చుట్టూ చక్కర్లు కొట్టనుంది. దీని పేరు జ/2025 =3 (ప్యాన్‌స్టార్స్). ఈ వారం మొత్తం కూడా సాధారణ కంటితో దీన్ని చూడొచ్చు. మరీ ముఖ్యంగా టెలిస్కోపుల అవసరం లేకుండానే దీనిని చూడవచ్చు. సూర్యోదయానికి ముందు ఆకాశంలో అద్భుతమైన ఖగోళ దృశ్యాన్ని చూడాలనుకునే వారికి ఇదొక గొప్ప అవకాశం. భారత్ లో వివిధ ప్రాంతాల నుంచి ఈ తోకచుక్క కనువిందు చేయనుంది.

18 వ తేది శనివారం నుంచి

సౌర వ్యవస్థకు అంచున ఉన్న ఈ తోకచుక్క ప్రస్తుతం మన సౌర కుటుంబంలోకి అడుగు పెట్టింది. ఈ నెల 18వ తేదీ (శనివారం) నుంచి మరింత ప్రకాశవంతంగా కనిపించనుంది. భూమికి చేరువ అయ్యే కొద్దీ దీని వెలుగు నాలుగు రెట్లు పెరుగుతుంది. చీకటి ప్రదేశాల నుండి చాలా మంది దీనిని సాధారణ కంటితో అంటే ఎటువంటి బైనాక్యులర్లు లేకుండా నేరుగా చూసే అవకాశం ఉంది.

దాదాపు 1,70,000 సంవత్సరాలు..

తోకచుక్కలు సౌరవ్యవస్థ పుట్టుక సమయంలో మిగిలిపోయిన మంచు గడ్డల శిథిలాలు. అవి సూర్యుడికి దగ్గరైనప్పుడు వేడెక్కి, ప్రకాశవంతమైన తోకలను ఏర్పరచుకుని సంచరిస్తుంటాయి. ప్యాన్‌స్టార్స్ కూడా అటువంటిదే. సూర్యుడి చుట్టూ ఒక పూర్తి పరిభ్రమణం చేయడానికి దీనికి దాదాపు 1,70,000 సంవత్సరాలు పడుతుంది దీనికి. అందుకే ఇది అత్యంత అరుదుగా కనిపిస్తుంది. దీన్ని వీక్షించే అవకాశం అత్యంత విలువైనది కూడా.

పెరిహీలియన్ వైపు

సూర్యుడికి అత్యంత సమీపంలో ఉండే పెరిహీలియన్ వైపు వేగంగా వెళుతోంది ఈ తోకచుక్క ఏప్రిల్ 19వ తేది న పెరిహీలియన్ కు మరింత చేరువ అవుతుంది. సుమారు ఒక వారం తర్వాత అంటే ఏప్రిల్ 25-26 మధ్య భూమికి దగ్గరగా వస్తుంది. ఇది- మనకు ఆ తోకచుక్క అత్యంత ప్రకాశవంతంగా కనిపించే సమయం. సూర్యుడికి దగ్గరవుతున్న కొద్దీ, అది ఆకాశంలో మరింత దిగువకు వెళ్తున్నప్పుడు ఉత్తరార్ధ గోళం నుండి చూడటం కష్టం అవుతుంది. సూర్యోదయానికి సుమారు 90 నిమిషాల ముందు సూర్యోదయానికి సుమారు 90 నిమిషాల ముందు ఆకాశంలో తూర్పు వైపు ఇది తక్కువ ఎత్తులో ఉంటుంది. ఢిల్లీ, ముంబై, బెంగళూరు వంటి నగరాల్లో ఇది కనువిందు చేయనుంది. పెగాసస్ స్క్వేర్ గా పిలిచే నాలుగు ప్రకాశవంతమైన నక్షత్రాల సమీపంలో దీనిని తేలిగ్గానే గుర్తించవచ్చు. ఈ నెల 17 వ తేది నుండి 24వ తేది వరకు తెల్లవారు జామున 5:30 నుంచి 6 గంటల మధ్య తోకచుక్క కచ్చితమైన మార్గాన్ని తెలిపే చిత్రాలు, ఫైండర్ చార్ట్‌లు నక్షత్రాలను చూసేందుకు ఉపయోగపడే స్టార్ వాక్ మొబైల్ యాప్‌లో అందుబాటులో ఉంటాయి.

స్పష్టంగా చూడాలంటే

తోకచుక్కను స్పష్టంగా చూడాలంటే, చీకటి ప్రదేశాన్ని ఎంచుకోవడం ఉత్తమం. తూర్పు దిశలో ఆకాశాన్ని చూడాలి. బైనాక్యులర్లు వాడటం మంచిది. ఈ నెలాఖరు నాటికి ఈ తోకచుక్క దక్షిణ దిశగా కదులుతూ సూర్యుడి కాంతిలో కలిసిపోతుంది. దీంతో ఉత్తరార్ధగోళం లో ఉండేవారికి శాశ్వతంగా దూరమౌతుంది.ఆ తరువాత దక్షిణార్ధ గోళంలో పరిధిలో నివసించే వారికి కనిపిస్తుంది.



## ఘనంగా వాగ్దేవి నగర మహాలక్ష్మి జాతర

**కొత్తపేట( మనసులో మాట) ఏప్రిల్ 17..** ఆత్రేయపురం మండలం ర్యాలీ గ్రామంలో వేంచేసి ఉన్న వాగ్దేవి నగర మహాలక్ష్మి అమ్మవారి వార్షిక జాతర శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆలయాన్ని పూలమాలలతో, విద్యుద్దీపాలంకరణలు, చలువ పందర్లు తో ఆలయంలో ఏర్పాటు చేశారు.వేకోజము నుండి బారులు తీరని భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కలు తీర్చుకున్నారు. సాయంత్రం సిరి మహోత్సవం, తీర్థం ఉయ్యాల సేవ నిర్వహించారు. చైర్మన్ నామాల శ్రీనివాసు, ఆలయ ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి, పాలక మండల సభ్యులు భక్తులకు ఏర్పాట్లు చేశారు.

## మహిళా సంరక్షణ పై అవగాహన



**ముమ్మిడివరం (మనసులో మాట ) ఏప్రిల్ 17..** రాజ్యంగంలో కల్పించిన మహిళా హక్కుల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ముమ్మిడివరం ఎస్ఐ డి.జ్వాలా సాగర్ పేర్కొన్నారు. మండలంలోని అనాతవరం పంచాయతీ పరిధిలోని దొమ్మేటి వారి పాలెం గ్రామంలో శుక్రవారం మహిళా సంరక్షణ పై జరిగిన అవగాహన సదస్సుకు ఎస్. ఐ జ్వాలా సాగర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ 18 ఏళ్ల లోపు చిన్నారులపై లైంగిక వేదింపులు,దాడులకు పాల్పడే వారికి పోక్సో చట్టం ద్వారా కఠిన శిక్షలు ఉంటాయని,అలాగే మహిళలు పని చేసే ప్రాంతంలో ఎవరైనా లైంగిక వేదింపుల కు పాల్పడినా దోషులను చట్ట ప్రకారం శిక్షలు ఉంటాయని, పని ప్రాంతంలో మహిళలకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని,పరిశ్రమల్లో పని చేసే మహిళలకు వారాంతపు సెలవులు, ప్రసూతి సెలవులతో పాటు మెటర్నిటీ బేనిపిట్స్ సక్రమంగా అందించాలని, మహిళలపై వివక్షతకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని యాజమాన్యాలకు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఎన్రోల్మెంట్ డ్రైవ్



**రంపచోడవరం మనసులో మాట ఏప్రిల్ 16..** పోలవరం జిల్లా అడ్డతీగల మండలం లో శుక్రవారం నాడు యుటిఎఫ్ ఆధ్వర్యంలో కినపర్తి, గౌరీపేట,కోనలోవ,వీరభద్రపురం, రాజానగరం మరియు గొండోలు గ్రామాలలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందని యుటిఎఫ్ నాయకులు తెలిపారు. పిల్లలను ప్రభుత్వ బళ్లోనే చేర్పిద్దాం ప్రభుత్వ బడులను బలోపేతం చేద్దాం అని నినాదంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.5 సంవత్సరాల పిల్లలను జాయిన్ చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ కమలారత్నం మరియు ప్రధాన కార్యదర్శి రాఘువులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వసతులు మెరుగుపరిచేందుకు చర్యలు



**ముమ్మిడివరం(మనసులో మాట ) ఏప్రిల్ 17..** ఉపాధి కూలీలకు వసతులు మరింత మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటామని ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు పేర్కొన్నారు. ముమ్మిడివరం మండలం సి.హెచ్ గున్నేపల్లి లో మురుగు కాలువలో పూడికి తీత పనులు చేస్తున్న ఉపాధి కార్మికులతో శుక్రవారం ఆయన మాట్లాడారు. చెయ్యే రు లో జరిగిన కార్యక్రమాన్ని ముగించుకునే తిరిగి వస్తుండగా సుమారు 80 మంది ఉపాధి కార్మికులు మురుగు కాలువలో పూడికతీత పనులు నిర్వహించడానికి చూసి అక్కడికి వెళ్లి వారితో మాట్లాడారు.. పనులు పూర్తిస్థాయిలో లభిస్తున్నాయా, మస్టర్లు సక్రంగా వేస్తున్నారా, వేతనాలు సక్రంగా అందుతున్నాయా అని వారిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఉపాధి కూలీలకు 100 రోజులు ఉండే పని దినాలను 125 రోజులకు పెంచడం జరిగిందని దీనివల్ల వారికి మరింత ఉపాధి చేకూరుతుందన్నారు,ఎండ వేడి అధికంగా ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్త పడాలని ఆయన సూచనలు ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత పింఛన్లను నాలుగు వేల రూపాయలకు పెంచడం జరిగిందని దివ్యాంగులకు 6000 పెంచడం జరిగిందన్నారు త్వరలోనే అర్హత గల అందరికీ పింఛన్లు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టబోతుందన్నారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలు కొందరు తమ గ్రామాల్లో ఇంటర్నల్ రోడ్లు వేయాలని కోరగా సి.హెచ్ గున్నేపల్లి రూ నాలుగు కోట్లతో సిసి రోడ్లు డ్రైనేజి ల నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని త్వరలోనే మిగతా ఇంటర్నల్ రోడ్లు కూడా పూర్తిస్థాయిలో ఆధునికరం చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే చెయ్యేరులో మంచినీటి పథకం నిర్మాణం కు రూ.17 కోట్లు నిధులు మంజూరయ్యయని త్వరలోనే ఆ పనులు ప్రారంభమవుతాయన్నారు. మంచినీటి పథకం నిర్మాణం పూర్తయితే సి.హెచ్ గున్నేపల్లి, చెయ్యేరు చుట్టు ప్రక్కల గ్రామాలకు మంచి నీటి సమస్య పరిష్కరం అవుతుంది అన్నారు. ఎమ్మెల్యే వెంట గొలకోటి దొరబాబు కూటమి నాయుకులు ఉన్నారు.

# 24 వ రోజు కొనసాగిన జిజిహెచ్ ఆర్ఎంసి సెక్యూరిటీ గార్డ్స్ రిలే నిరాహారదీక్ష




**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 17..** కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి మరియు రంగరాయ వైద్య కళాశాలలో సెక్యూరిటీ సేవలందిస్తున్న కార్మికులకు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జీతాలు పెంచాలని, క్యాజువల్ లీవులు అమలు చేయాలని, అక్రమంగా విధులకు దూరం చేసిన గార్డ్స్ ని డ్యూటీలోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో జిజిహెచ్ సెక్యూరిటీ కార్యాలయం వద్ద మార్చి 25 న ప్రారంభమైన రిలే నిరాహార దీక్షలు 24వ రోజైన శుక్రవారం కూడా నిర్వహించారు.

సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు మేడిశెట్టి వెంకటరమణ దీక్షలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిజిహెచ్ లో గత 20 సంవత్సరాలు గా ఎన్నడూ లేనివిధంగా ప్రస్తుత కాంట్రాక్టు సంస్థ నిరంకుశత్వం కొనసాగుతోందన్నారు. జీతాలు పెంచాలని, క్యాజువల్ సెలవులు అమలు చేయాలని అడిగితే కార్మికులను విధులకు దూరం చేయడం జరుగుతుందన్నారు. జిజిహెచ్ అధికారులు, కార్మిక శాఖ అధికారుల ఆదేశాలు కూడా కాంట్రాక్టు సంస్థ అమలు చేయడం లేదన్నారు.

సిఐటియు నగర కో కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ శ్రీ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ యాజమాన్యం ఒక్కో సెక్యూరిటీ గార్డ్ నెల జీతం లో సుమారు 2300/-రు కాజేస్తున్నారని విమర్శించారు. ఆర్ఎంసి సెక్యూరిటీ గార్డ్స్ కి నేటికీ ఫిబ్రవరి నెల జీతం జమ చేయలేదన్నారు. సెక్యూరిటీ గార్డ్స్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత నెల 17 వ తేదీన సూపరింటెండెంట్ వారికి లేఖ అందించామన్నారు.

24 వ రోజు దీక్షల్లో సెక్యూరిటీ గార్డ్స్ కె.భాగ్యలక్ష్మి, శేరు దుర్గ, పోతుల దేవి, ఎస్. శివగంగ లు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో లంకే ధర్మ , అప్పన్న, బాలరాజు, శ్రీనివాస్, సోమరాజు , ధర్మారావు, విజయ కుమార్, లక్ష్మీప్రియ, ఆదినారాయణ, ప్రసాద్ , రాణి, సత్యవతి , కృష్ణ వేణి, దేవి తదితరులు పాల్గొన్నారు.

## స్వీయ జన గణన లో

# ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం ప్రధాన లక్ష్యం

### - ఎంపీడీవో గోవిందు



**గోకవరం (మనసులో మాట), ఏప్రిల్ 17 :** స్వీయ గణనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం, ఖచ్చితమైన, సమగ్రమైన జనగణన నిర్వహణకు దోహదం చేయడం ప్రధాన లక్ష్యమని ఎంపీడీవో గోవిందు తెలిపారు. మండల కేంద్రం గోకవరంలో శుక్రవారం ఎంపీడీవో గోవిందు సమక్షంలో జనగణన కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన జనగణన2027 కార్యక్రమంలో భాగంగా మొదటిసారిగా ప్రవేశపెట్టిన స్వీయ గణన ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎంపీడీవో గోవింద్ తెలిపారు. ఇందులో భాగంగా జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్ కు, మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు సుంకర శ్రీవల్లి వీరబాబుకు, జడ్పిటిసి సభ్యురాలు దాసరి శ్రీరంగ రమేష్ కు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి కన్నబాబు హాలోనెన్ కు డిజిటల్ స్వీయ గణన పై అవగాహన కల్పించడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు. ఏ ఎస్ ఓ భవాని, కార్యాలయ ఏవో శ్రీనివాస్ , సీనియర్ అసిస్టెంట్ కిషోర్ కుమార్ తో కలిసి స్వీయ గణన ప్రక్రియ గురించి వివరించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ పోర్టల్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ఇందులో భాగంగా పంచాయతీ కార్యదర్శులు, స్వర్ణ గ్రామ సిబ్బంది, వెలుగు సిబ్బంది, ఎంజిఎన్ఆర్ఇజిఎన్ సిబ్బంది సచివాలయ పరిధిలో ఉన్న ప్రజా నాయకులకు ప్రజలకు స్వీయ గణన పై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా స్వీయ గణనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం, ఖచ్చితమైన, సమగ్రమైన జనగణన నిర్వహణకు దోహదం చేయడం ప్రధాన లక్ష్యమని ఎంపీడీవో గోవిందు తెలిపారు

# అనారోగ్య బాధితులకు బాసటగా సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

## - ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ



**తణుకు(మనసులో మాట), ఏప్రిల్ 17 :** ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 41 లక్షల 72 వేల 651 రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ నేరుగా లబ్ధిదారులకు అందజేశారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే నానుడిని నిజం చేస్తూ, అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద కుటుంబాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ఇందులో భాగంగా, తణుకు నియోజకవర్గానికి చెందిన 65 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 41,72,651ల నిధులను అందజేశారు. గుండె, కిడ్నీ, క్యాన్సర్ వంటి తీవ్రమైన అనారోగ్య సమస్యలతో కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఈ సహాయం అందించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఆపదలో భరోసానిస్తుందని తెలిపారు. ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని, అత్యవసర వైద్య అవసరాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరంగా మారిందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పార్టీలకు అతీతంగా సహాయం అందుతుందని వారు హామీ ఇచ్చారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి, స్థానిక ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




### ఆరిమిల్లి రాధాకృష్ణకు

# కీలక బాధ్యతలు

## - తణుకులో టీడీపీ శ్రేణుల సంబరాలు

**తణుకు (మనసులో మాట), ఏప్రిల్ 17:** తణుకు నియోజకవర్గ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ తెలుగుదేశం పార్టీ జోనల్ కోఆర్డినేటర్‌గా నియమితులైన సందర్భంగా తణుకు నియోజకవర్గంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, నియోజకవర్గంలోని పార్టీ కార్యాలయానికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఆరిమిల్లి రాధాకృష్ణకి పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అందరి సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ: "తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ కార్యకర్తల పక్షాన నిలిచే పార్టీ. పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, అంకితభావంతో పనిచేస్తాను. ప్రజలకు నిరంతరం సేవ చేస్తూనే, పార్టీ సిద్ధాంతాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లి టీడీపీని మరింత బలోపేతం చేస్తాం. ఈ ప్రయాణంలో కార్యకర్తలు, నాయకుల సహకారం ఎంతో అవసరం," అని పిలుపునిచ్చారు.

### రిజర్వ్ స్థానాలను రాజకీయ వారసులకు కాకుండా

# సాధారణ మహిళలకు దక్కేలా చూడాలి

## - మహిళా బిల్లు'పై జరిగిన చర్చలో జనసేన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ విజ్ఞప్తి..



**కాకినాడ (మనసులో మాట) ఏప్రియల్ 17..** చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కోసం కేంద్రం తీసుకొస్తున్న బిల్లు ద్వారా మహిళలకు రిజర్వు చేయబోయే స్థానాలను రాజకీయ వారసులకు కాకుండా అన్ని వర్గాలకు చెందిన సాధారణ మహిళలకు దక్కేలా చూడాలని జనసేన ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. గురువారం లోక్ సభలో మహిళా బిల్లుపై జరిగిన చర్చలో జనసేన పార్టీ తరపున ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడారు. దశాబ్దాలుగా చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం చర్చలకే పరిమితం అవ్వగా, నేడు ప్రధాని మోడీ నాయకత్వంలో మహిళా సాధికారిక, నాయకత్వ అభివృద్ధి దిశగా అడుగులు వేయడం అభినందనీయమన్నారు, 1992 లో రాజ్యాంగ సవరణ ద్వారా స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడంతో సుమారు 44 శాతం మహిళలు ప్రజా ప్రతినిధులుగా ఉన్నారని, అయితే స్థానిక సంస్థలతో పోల్చుకుంటే పార్లమెంట్, అసెంబ్లీలలో మహిళల ప్రాతినిధ్యం అంతంత మాత్రంగానే ఉందన్నారు, 18వ లోక్ సభలో 13.6, రాజ్యసభలో 14, రాష్ట్రాల అసెంబ్లీలో కేవలం 9 శాతం మాత్రమే మహిళల ప్రాతినిధ్యం ఉందన్నారు. మహిళా బిల్లు ఆమోదం తర్వాత సాధారణ మహిళలకు అవకాశాలు కల్పించకపోతే చట్టం నిరుపయోగమవుతుందన్నారు, మహిళా బిల్లు చట్టంగా మారకముందే తమ నాయకుడు పవన్ కళ్యాణ్ మహిళల రాజకీయ ప్రాతినిధ్య అవసరం గుర్తించి 2019 లోనే ఎన్నికల మేనిఫెస్టోలో ప్రధాన అంశంగా చేర్చారని గుర్తుచేశారు. అలాగే డిలిమిటేషన్ బిల్లు తో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరుగుతుందనే భయాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఏ రాష్ట్రానికి నష్టం జరగకుండా, ప్రతి రాష్ట్రానికి కనీసం 50 శాతం సీట్లు పెంచుతామని ప్రధాని మోడీ స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగిందన్నారు. మహిళా బిల్లుకు జనసేన పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని, 2029 తర్వాత దేశంలో మహిళా ప్రజాప్రతినిధుల సంఖ్య మరింత పెరిగి భారత పార్లమెంట్ మరింత సమర్థవంతంగా మారుతుందని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ విశ్వాసం వ్యక్తం చేశారు.

### ఎస్ పైడిపాలలో భూములు సర్వే పై

# అవగాహన ర్యాలీ



**రౌతులపూడి, (మనసులో మాట) ఏప్రియల్ 17 :** మండలంలోని ఎస్ పైడిపాల గ్రామంలో సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయ భూములు రిజర్వేపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల రీ సర్వే అధికారి రవితేజ విచ్చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ సర్వే ను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని రవితేజ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఈగల సత్తిబాబు, గొల్లు పెద్ద దివాణం, మల్లంపేట తెలుగుదేశం నాయకులు శ్రీరం రెడ్డి శ్రీనివాస్, మరియు ఎస్ పైడిపాల సచివాలయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా ఉన్న మాదిగల సమస్యలపై చెన్నై మాదిగ ప్రతినిధుల సభలో చర్చిస్తాం

## - దండు వీరయ్య మాదిగ ఏపీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు



**తుని (మనసులో మాట). ఏప్రియల్ 17..** త్వరలో దక్షిణాది రాష్ట్రాల మాదిగల ప్రతినిధుల సదస్సు చెన్నైలో నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ తెలియజేశారు.కాకినాడ జిల్లా తుని లోవ కొత్తూరు గ్రామంలో శ్రీ తలుపులమ్మ అమ్మవారిని దర్శించుకున్న మీడియాతో మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ చట్టాన్ని పోలీసు అధికారులు నిష్పక్షపాతంగా అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాల డిజిపి లకు ఆదేశాలు ఇవ్వాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత దళితులపై దాడులు అత్యాచారాలు నివారించడానికి ప్రతి నియోజకవర్గంలో మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకొని వెళ్ళాలని కోరారు.దేశవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను భారత రాజ్యాంగంలోని ఆనాటి జనాభా కు అనుగుణంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రిజర్వేషన్లు కేటాయించడం జరిగిందని,77 సంవత్సరాల కాలంలో రిజర్వేషన్లు మేము 10 రెట్లు జనాభా పెరిగింది కానీ రిజర్వేషన్లు మాత్రం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒక్క శాతం కూడా పెంచలేదని, విద్యా ఉద్యోగ రంగాలలో చాలా వెనకబడి ఉన్నామని, నూతన కులగణాంకాల సేకరణ ద్వారా ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు పెంచడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని, 2029 ఎన్నికల నాటికి మా జనాభా లెక్కలు స్పష్టంగా ప్రకటించాలని తెలియజేశారు. రిజర్వేషన్లు పెరగకపోతే దేశవ్యాప్తంగా ఆందోళనలు రంగం సిద్ధం చేస్తామని, చెన్నై లో జరిగే సదస్సులో మా నిర్ణయాన్ని ప్రకటిస్తామని, సుప్రీంకోర్టు మార్చి 24న ఎస్సీ కులస్తులు మతం మారితే హోదా ఉండదని ఒక కేసు విషయంలో తీర్పు ఇవ్వడం జరిగిందని, రిజర్వేషన్లు కుల ప్రాతిపదికగా సంక్రమిస్తున్నాయని, ఈ దేశంలో మొదటి వారు దళితులని మాకు ప్రాథమికంగా సంక్రమిస్తున్న రిజర్వేషన్లు లేకుండా తొలగిస్తే 3వ ప్రపంచ యుద్ధం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు పలివెల శివమణి, తుని మండల ప్రెసిడెంట్ చిందాడ నాగేశ్వరరావు, పలివెల ఏసుబాబు, మార్లపూడి రాజు, తోమంద్ర రమేష్, వైరాల నాగమణి, పలివెల సీత, ఆరుగుల రాజబాబు, చాట్ల రమేష్, పుప్పల రాజయ్య, పలివెల శ్రీనుబాబు, కడింపల్లి నాగేశ్వరరావు, పలివెల గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

**ముమ్మిడివరం(మనసులో మాట ) ఏప్రిల్ 17..** ముమ్మిడివరం విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మత్తుల నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రాంబాబు తెలిపారు.శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు ముమ్మిడివరం మండలం అంతా విద్యుత్ సరఫరాను నిలిపివేయడం జరుగుతుందన్నారు. విద్యుత్తు వినియోగదారులు ఈ విషయాన్ని గుర్తించి సహకరించవలసిందిగా ఆయన కోరారు.



## కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో
# మెన్ గ్రీవెన్స్

**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 17..** కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ప్రతి శుక్రవారం నాడు సిబ్బంది సంక్షేమం దృష్ట్యా నిర్వహించే మెన్ గ్రీవెన్స్ లో భాగంగా శుక్రవారం కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయం లో దాదాపు ఐదు మంది సిబ్బంది స్వయంగా ఎస్పీ ని కలిసి వారి బదిలీల నిమిత్తం అర్జీలు సమర్పించారు. దరఖాస్తులు స్వీకరించిన ఎస్పీ వారి సమస్యలు ఓపికతో విని సానుకూలంగా స్పందించారు. నిత్యం వివిధ రకాల డ్యూటీలలో పని ఒత్తిడితో ఉండే సిబ్బంది కోసం శుక్రవారం కేటాయించి, వారి వద్ద నుండి ఉద్యోగపరంగా లేదా వ్యక్తిగత సమస్య ఏదైనా దరఖాస్తు చేసుకోవడానికి ఈ వెసులుబాటు కల్పించారు. దీనిపై కాకినాడ జిల్లా పోలీస్ సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కరెంటు కోతలకు చెక్ ఇంటిపై సోలార్ పెట్టుకోండి

## - 300 యూనిట్లు ఉచితం - కోన సత్యనారాయణ



**మండపేట (మనసులో మాట ) ఏప్రిల్ 17..** ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక కార్యక్రమమని బీజేపీ సీనియర్ నాయకులు కోన సత్యనారాయణ అన్నారు. ఇళ్లపై రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవడానికి ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ పథకం ముఖ్య ఉద్దేశం ప్రజలకు ఉచిత విద్యుత్తును అందించడం, సోలార్ శక్తి వినియోగాన్ని ప్రోత్సహించడమే అని ఆయన వివరించారు. ఈ పథకం ద్వారా నెలకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు పొందవచ్చని, అంతేకాకుండా ప్యానల్స్ ఏర్పాటుకు కేంద్రం సబ్సిడీ కూడా ఇస్తుందని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో విద్యుత్ పంపిణీ సంస్థ ద్వారా , మున్సిపల్ అధికారులను కలిసి ఈ సోలార్ పథకం పొందవచ్చని సూచించారు. దీనివల్ల విద్యుత్ బిల్లులు గణనీయంగా తగ్గుతాయని, పర్యావరణానికి మేలు జరుగుతుందని, మిగులు విద్యుత్తును అమ్మి ఆదాయం కూడా పొందవచ్చని తెలిపారు.ఏప్రిల్ నెలలోనే ఎండలు విపరీతంగా ఉన్నాయని, కరెంటు ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉక్కపోతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు విద్యుత్ సరఫరా పూర్తిస్థాయిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కరెంటు గురించి టెన్షన్ వద్దని, ఇంటిపై సోలార్ పెట్టుకుంటే సరిపోతుందని ప్రజలకు సూచించారు.

# ఏలేశ్వరంలో ఒకేషనల్ ట్రైనింగ్

**ఏలేశ్వరం (మనసులో మాట) ఏప్రిల్ 17..** 2025-26 సంవత్సరం లో వొకేషనల్ విద్య లో భాగంగా ఆటోమోటివ్ ట్రేడ్ విభాగంలో హోండా షో రూమ్ ఏలేశ్వరం లో వొకేషనల్ ట్రైనర్ బి. మహేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఏలేశ్వరం విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ జరిగినది. విద్యార్థులు హేమంత్, విశాల్, పవన్ సాయి తేజ, అర్జున్ తదితరులు పాల్గొని బైక్ మెకానిక్ మెళకువలు పనితీరును శిక్షణ పొందినారు. ఈ విధమైన శిక్షణలు విద్యార్థులకు ఉపయోగమని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎన్ . లక్ష్మీ తులసి,ఉపాధ్యాయులు విధార్డులను అభినందించారు. అదేవిధంగా ఈ అవకాశాన్ని కల్పించిన షో రూమ్ ఓనర్ సూరిబాబు ని అభినందించారు

# టైలరింగ్ తో ఉద్యోగ అవకాశాలు

## - రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ నిర్వహించిన పరీక్షల్లో స్వర్ణాంధ్ర విద్యార్థులు ఘనవిజయం
## - ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినులకు స్వర్ణాంధ్రలో అభినందన



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 17:** స్వర్ణాంధ్ర ఉచిత కుట్టు శిక్షణ ద్వారా అనేకమంది ప్రభుత్వ పాఠశాలల్లో కుట్టు టీచర్లుగా పని చేస్తున్నారని స్వర్ణాంధ్ర ముఖ్య నిర్వాహకులు లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబు అన్నారు శనివారం ఉదయం స్థానిక లాలాచెరువులోని స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు ఈ సందర్భంగా రాష్ట్ర సాంకేతిక శిక్షణ పరీక్షలలో టైలరింగ్ అండ్ డ్రెస్ మేకింగ్ విభాగాల్లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైన విద్యార్థినులను రాంబాబు అభినందించారు ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ సుమారు 500 మంది స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎగ్జామినేషన్ పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారని అందుకు స్వర్ణాంధ్ర ఉచిత తీసిన వారికి శిక్షణ అందించి మెటీరియల్ బహుకరించిందన్నారు ప్రభుత్వం ప్రకటించిన కుట్టు టీచర్ పరీక్షా ఫలితాల్లో స్వర్ణాంధ్ర విద్యార్థులు విజయం సాధించడం పట్ల రాంబాబు హర్షం వ్యక్తం చేశారు. మే 1 నుండి జూన్ 12 వరకు టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సులో స్వర్ణాంధ్ర విద్యార్థులు చేరుతున్నారని వారికి వారికి కావలసిన ఆర్థిక సహాయాన్ని స్వర్ణాంధ్ర సేవా సంస్థ అందిస్తుందన్నారు . మహిళలు స్వయం వృద్ధి చెందాలనేదే స్వర్ణాంధ్ర లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో వీ.పద్మావతి, దివ్య, స్వాతి లక్ష్మి కుసుమ వాసవి తదితరులు పాల్గొన్నారు.

# రాయవరం విజ్ఞాన్ విద్యార్థుల ప్రతిభ

## - అభినందించిన ఎమ్మెల్యే వేగుళ్ళ...



**మండపేట (మనసులో మాట ) ఏప్రిల్ 17..** ఇటీవల ప్రకటించిన ఆంధ్ర ప్రదేశ్ ఇంటర్మీడియట్ ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన రాయవరం విజ్ఞాన్ కళాశాల విద్యార్థులను రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అభినందించారు. మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో రాయవరం విజ్ఞాన్ కళాశాల యాజమాన్యం విద్యార్థులతో కలసి శుక్రవారం ఎమ్మెల్యే వేగుళ్ళ ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం దుశ్శాలువాతో సత్కరించి, సీల్డ్ ను బహుకరించారు. ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాలలో ఎంపీసీ విభాగంలో సుందర హరి శ్రీ మహాలక్ష్మి 990 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచారు. అలాగే మేడపాటి లక్ష్మీ గణపూజిత 989 మార్కులు సాధించి విశిష్ట ప్రతిభను చాటుకున్నారు. గ్రామీణ ప్రాంతంలో ఇటువంటి అద్భుత విజయాలు సాధించిన విజ్ఞాన్ కళాశాల యాజమాన్యాన్ని ఎమ్మెల్యే ప్రత్యేకంగా ప్రశంసించారు. విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్లే విధంగా సంస్థ చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల అకడమిక్ అడ్వైజర్ డాక్టర్ మల్లిడి అమ్మిరెడ్డి, ఉండవిల్లి రాంబాబు, వై.ఆర్.కె. పరమహంస, విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ మల్లిడి శేష వేణి, విజ్ఞాన్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఎస్.అచ్చిరెడ్డి, వి.ఎస్.ఆర్.రూరల్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ మల్లిడి సతీష్ రెడ్డి విజ్ఞాన్ జూనియర్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ సబ్బెళ్ళ శ్రీ సాయి విక్రమ్ రెడ్డి పాల్గొన్నారు.

# మహిళల భద్రతపై ప్రత్యేక అవగాహన - ఎస్సై టి రామకృష్ణ



**కోటనందూరు (మనసులో మాట) ఏప్రిల్ 17..** కాకినాడ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, పెద్దాపురం డీఎస్పీ కె. సత్యనారాయణ మరియు తుని రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. చెన్నకేశవరావు పర్యవేక్షణలో, కోటనందూరు పోలీస్ స్టేషన్ ఎస్సై టి. రామకృష్ణ ఆధ్వర్యంలో ఈ రోజు కోటనందూరు మండలంలో అవగాహన కార్యక్రమం నిర్వహించబడి ంది. ఈ కార్యక్రమంలో కోటనందూరు గ్రామంలో వెలుగు ఆఫీస్ వద్ద మండల పరిధిలోని డ్వాక్రా మహిళా సంఘ సభ్యులకు మహిళల భద్రతపై ప్రత్యేకంగా అవగాహన కల్పించడం జరిగినది. మహిళలు ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే పోలీసులను సంప్రదించాలని అలాగే గ్రామాలలో గంజాయి వంటి మాదక ద్రవ్యాల వినియోగం మరియు అక్రమ రవాణాపై అప్రమత్తంగా ఉండాలని, అలాంటి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. సైబర్ నేరాలపై కూడా అవగాహన కల్పిస్తూ, అపరిచిత ఫోన్ కాల్స్, ఓటీపీలు, బ్యాంక్ వివరాలు ఎవరితోనూపంచుకోకూడదని, సోషల్ మీడియాలో మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, డ్వాక్రా మహిళా సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# జగన్మాత అమ్మవారి దివ్య మంగళ దర్శనం



**గోకవరం (మనసులో మాట), ఏప్రిల్ 17 :** ఏజెన్సీ ముఖద్వారం, మండల కేంద్రమైన గోకవరంలోని స్థానిక దేవి చౌక్ ఆలయంలో కొలువై ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారు దివ్య మంగళ దర్శనం కోసం శుక్రవారం అత్యధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారిగా, రైతుల పాలిట కల్పవల్లిగా పూజలందుకుంటున్న శ్రీ కనకదుర్గ అమ్మవారి దివ్య మంగళ దర్శనం కోసం భక్తులు అత్యధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారని ఆలయ అర్చకులు వల్లూరి జగన్నాథ శర్మ, శ్రీను శర్మ తెలిపారు



## దళిత హక్కుల పోరాటసమితి మహాసభలను జయప్రదం చేయాలి

**రాజోలు ఏప్రిల్ 17 మనసులోమాట:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ రాజోలులో ఏప్రిల్ 25న జరిగే దళిత హక్కుల పోరాట సమితి మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా డి.హెచ్.పి.ఎస్. జిల్లా గౌరవాధ్యక్షుడు దేవ రాజేంద్రప్రసాద్ పిలుపునిచారు. రాజోలు అంబేద్కర్ కమ్యూనిటీ భవనంలో దళిత సంఘాల నాయకుల సమావేశం పిడిఎఫ్ రాష్ట్ర నాయకులు దీపాటి శివప్రసాద్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా దేవా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ దళిత హక్కుల పరిరక్షణ కోసం, భారత రాజ్యాంగ రక్షణ కోసం, దళితులు క్రైస్తవులు ముస్లింలు పై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా నిరంతరం పోరాడుతున్న దళిత హక్కుల పోరాట సమితి జిల్లా మహాసభలను ఈనెల 25వ తేదీన రాజోలు అంబేద్కర్ కమ్యూనిటీ భవనంలో జరుగుతాయని తెలిపారు. ఈ మహాసభలకు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని అన్నారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా రాజోలు శాసనసభ్యులు దేవ వరప్రసాద్, డి.హెచ్.పి.ఎస్. రాష్ట్ర అధ్యక్షులు జె.వి. ప్రభాకర్, ముఖ్య వక్తగా వి.సి.కె. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్, హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో రాజోలు నియోజకవర్గ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పాలమూరి శ్యాంబాబు, విప్పర్తి సాయిబాబా, బత్తుల మురళి కృష్ణ, లిఖితపూడి బుజ్జి, పుల్లెల ఆనంద్, తాడి సత్యనారాయణ, చింతా వరప్రసాద్, మందపాటి మధు, చింతా శ్రీనివాస్, ఏఐవైఎఫ్ కన్వీనర్ ఎలుమర్తి వెంకట్, ఏఐఎస్ఎఫ్ రాజోలు పట్టణ అధ్యక్షులు వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతుల నవీన్ పుట్టినరోజు
## తెలుగు తమ్ముళ్లు ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ



**గోకవరం (మనసులో మాట), ఏప్రిల్ 17 :** టిడిపి కాకినాడ పార్లమెంటరీ అధ్యక్షుడు, మాజీ జడ్పీ చైర్మన్, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ పుట్టినరోజును పురస్కరించుకొని తెలుగు తమ్ముళ్లు శుక్రవారం మండల కేంద్రం గోకవరం ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి లో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఇలా సేవా కార్యక్రమం ద్వారా తమ అభిమాన నాయకుడు జ్యోతుల నవీన్ పుట్టినరోజును జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని టిడిపి నాయకులు తెలిపారు. నియోజకవర్గ నవ వధువునకు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా జ్యోతుల నవీన్ ఆర్థిక భరోసా అందించడం తమకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి కన్నబాబు హాలోనెన్, మండల పార్టీ అధ్యక్షుడు పిల్లా అర్జున సారధి (చంటిబాబు), మాజీ జెడ్పిటిసి పాలూరి బోసు బాబు, నియోజవర్గ మహిళ అధ్యక్షురాలు కోట సత్యవతి సూరిబాబు, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు రాయవరపు శ్రీనివాసరావు, అల్లాడ అరుణ, మండిగ గంగాధర్, గళ్ళ రాము, ఉంగరాల గణేష్, పోసిన ప్రసాద్, పల్లెల బాబి, బత్తుల సారంగదరుడు (ఎస్ బాబు), నాగం వెంకటపతి, నలమహారాజు, దిండిరాజు, చోడిశెట్టి గోపీనాథ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు

# ఇళ్ల స్థలాల మళ్లింపు ఎందుకు?

### పిఠాపురం ఇళ్ల స్థలాల మళ్లింపు వ్యవహారం పై తీవ్రంగా మండిపడ్డ వైసిపి - జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు



**పిఠాపురం, ( మనసులో మాట )ఏప్రిల్ 17 :** పిఠాపురం నియోజకవర్గంలో పేద ప్రజలకు గతంలో కేటాయించిన ఇళ్ల స్థలాలను ఇతర అవసరాలకు మళ్లించవద్దని కోరుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు వంగా గీతా విశ్వనాథ్ గళమెత్తారు. శుక్రవారం ఆమె పార్టీ శ్రేణులతో కలిసి కాకినాడ జిల్లా కలెక్టరేట్‌కు వెళ్లి, జిల్లా కలెక్టర్ హరేంధీర ప్రసాద్ గారికి ఈ మేరకు ఒక అధికారిక వినతి పత్రాన్ని అందజేశారు. నిరుపేదల గృహ హక్కులకు భంగం కలిగించేలా ఉన్న భూమి బదిలీ ఉత్తర్వులను తక్షణమే నిలిపివేయాలని ఆమె ఈ సందర్భంగా కలెక్టర్‌ను కోరారు. పిఠాపురం నియోజకవర్గంలోని మసీదు మాన్యం,నర్సింగాపురం లేఅవుట్‌లలో వేలాది మంది లబ్ధిదారులకు ప్రభుత్వం గతంలో స్థలాలను కేటాయించిందని, అయితే ఇప్పుడు ఆ భూములను పాఠశాలలు, కళాశాలల నిర్మాణం కోసం మళ్లిస్తున్నారనే వార్తలు వారిని కలవరపెడుతున్నాయని వంగా గీత పేర్కొన్నారు. సొంత గూడు కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న పేద కుటుంబాలు, ఈ మళ్లింపు నిర్ణయం వల్ల తీవ్ర ఆవేదనకు మరియు ఆందోళనకు గురవుతున్నాయని ఆమె కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అభివృద్ధి పనుల కోసం పేదల పొట్ట కొట్టడం సరికాదని, విద్యాసంస్థల నిర్మాణానికి ఇతర ప్రత్యామ్నాయ ప్రభుత్వ భూములను పరిశీలించాలని ఆమె సూచించారు. లబ్ధిదారుల ప్రయోజనాలను కాపాడటమే ధ్యేయంగా జిల్లా యంత్రాంగం సానుకూల నిర్ణయం తీసుకోవాలని వంగా గీత వైసీపీ కలెక్టర్ కు లేఖ ద్వారా తెలిపారు . పేదలకు న్యాయం జరిగే వరకు తాము అండగా ఉంటామని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మండలి సమితి సభ్యుడు గండేపల్లి బాబి, గొల్లప్రోలు జడ్పిటిసి నాగలోవరాజు, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు

# అన్నా క్యాంటీన్ సలహా సంఘం సభ్యులకు అవగాహన



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 17..** కాకినాడ లో అన్నా క్యాంటీన్ల సమర్థవంత మైన నిర్వహణ సేవల మెరుగుదలకు దోహదపడేలా స్థాయి సలహా సంఘం అవగాహన కార్యక్రమం కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయం లోని సమావేశం హాల్లో శుక్రవారం నిర్వహించారు . ఈ సమావేశానికి అన్నా క్యాంటీన్, ఏపీ సీఈఓ పి. వంశీధర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్నా క్యాంటీన్లు పేద, మధ్యతరగతి ప్రజలకు తక్కువ ధరలో నాణ్యమైన భోజనం అందించే ముఖ్యమైన సంక్షేమ పథకమని తెలిపారు. ఈ సేవలు మరింత సమర్థవంతంగా ప్రజలకు అందేలా సలహా సంఘం సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. క్యాంటీన్లలో ఆహార నాణ్యత, పరిశుభ్రత, సమయపాలన వంటి అంశాలపై నిరంతరం పర్యవేక్షణ అవసరమని చెప్పారు. అలాగే, స్థానిక సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించేందుకు సభ్యులు చురుకుగా పనిచేయాలని, క్యాంటీన్లపై ప్రజల విశ్వాసం మరింత పెంచే దిశగా కృషి చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అన్నా క్యాంటీన్ల సేవలను మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సలహా సంఘం సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొని తమ అభిప్రాయాలు, సూచనలు వెల్లడించారు. క్యాంటీన్ల నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా అన్నా క్యాంటీన్ల పనితీరు మెరుగుపడటంతో పాటు, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందేలా చర్యలు చేపట్టాలని నిర్ణయించారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ కే శ్రీనివాస్, ఈ ఈ కనకరావు, డి ఈ లక్ష్మీనారాయణ, సలహా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు తమ్ముళ్లు తిరుపతి గోశాలకు గడ్డి సేకరణ

### ఎమ్మెల్యే నెహ్రూ తలపెట్టిన పుణ్య కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
### జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్ పిలుపు



**గోకవరం (మనసులో మాట), ఏప్రిల్ 17 :** తిరుమల తిరుపతి గోశాలకు సంవత్సరం నిండా సరిపడే గడ్డిని నిల్వచేసి గోవులకు కడుపు నింపాలని ఎమ్మెల్యే , టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ ఇచ్చిన పిలుపుతో జగ్గంపేట నియోజవర్గంలో తెలుగు తమ్ముళ్లు గోశాలకు సేవ చేసే కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఇందులో భాగంగా గోకవరం మండలంలో అడపా భరత్ కుమార్ పలు గ్రామాలలో స్థానిక నాయకులతో కలిసి గోవులకు గడ్డిని సేకరిస్తున్నారు. శుక్రవారం కృష్ణునిపాలెం గ్రామంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కన్నబాబు హాలోనెన్ ఆధ్వర్యంలో సేకరించిన గడ్డిని ఆయన పరిశీలించారు. తంటికొండ గ్రామంలో గ్రామపార్టీ అధ్యక్షుడు నాగం వెంకటపతి, తంటికొండ దేవస్థానం చైర్మన్ బదిరెడ్డి అచ్చెన్నదొర, బద్దిరెడ్డి బాబి, దాసరి సీతారామకృష్ణ, మలిరెడ్డి సిరి సహకారంతో సేకరించిన గడ్డిని, గాదెలపాలెం గ్రామంలో టిడిపి నాయకుడు, భూపతిపాలెం స్కూల్ చైర్మన్ గళ్ళ రాము ఆధ్వర్యంలో సేకరించి గడ్డిని, ఫజుల్లాబాద్ గ్రామంలో నాగం వెంకటపతి ద్వారా సేకరించిన గడ్డిని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ మండిగ గంగాధర్, గోకవరం మండల టిడిపి మీడియా కోఆర్డినేటర్ కొంగరపు రాజు, జగ్గంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ దిబ్బ నాగమణి శ్రీను, రఘు తదితరులు పాల్గొన్నారు.



# మండుతున్న సూర్యుడు

**- వేసవి మంటలు**

**- వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు అవసరం**

**ముమ్మిడివరం(మనసులో మాట ) ఏప్రిల్ 17..** వేసవి వచ్చేసింది.. మండే ఎండలను తెచ్చేసింది.. బయటకు వెళ్తే సుర్రుమనిపిస్తోంది.. ఈ ఏడాది ఏప్రియల్ తొలి వారం నుంచే ఉష్ణోగ్రతలు పెరగడం ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తుంది. సాధారణంగా మే నెల ప్రథమార్థంలో పెరగాల్సిన ఉష్ణోగ్రతలు ఎల్‌నినో ప్రభావంతో ఏప్రిల్ మొదటి వారంలోనే పెరిగాయి.ముమ్మిడివరం నియోజకవర్గం లో కూడా అధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడం వేసవి తీవ్రతకు అద్దం పడుతుంది. ఈ వేసవిలో సాధారణ ఉష్ణోగ్రతల కంటే దాదాపు మూడు డిగ్రీల వరకూ అధికంగా నమోదు అవుతున్నట్లు వాతావరణ శాఖ (ఐఎండీ) ఇప్పటికే హెచ్చరించింది. రెక్కల కష్టం మీద జీవనం సాగించే సామాన్యులపై ఎండ తీవ్ర ప్రభావాన్ని చూపుతుందనే ఆందోళన వ్యక్తమవుతుంది. దీనివల్ల వృద్ధులు, చిన్నారులు, మహిళలు, ఇటుక పరిశ్రమ, భవన నిర్మాణ కార్మికులు, రోగ నిరోధశక్తి తగిన మోతాదులో లేని అనారోగ్య తీవ్రత ఉన్నవారు ఎక్కువగా వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో వడదెబ్బకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్యారోగ్య శాఖ విస్తృత ప్రచారం నిర్వహిస్తుంది. జిల్లా వైద్యారోగ్యశాఖ ఉమ్మడి జిల్లాల్లోని అన్ని ఏరియా, ప్రభుత్వ ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఓఆర్ఎస్ ద్రావణాన్ని అందుబాటులో ఉంచి ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తుంది. వేసవి దృష్ట్యా ఎండ తీవ్రత ఉన్న సమయంలో మానవుని శరీరంలోకి సంభవించే ఉష్ణోగ్రతలను తట్టుకోవడం లేదా నియంత్రించే శక్తి విఫలం కావడం వల్లే ఈ వడదెబ్బ సంభవిస్తుంది. వేడిగాలుల వల్ల వడదెబ్బ (హీట్ స్ట్రోక్), శరీరంలో లవణాలు కొల్పోవడం (డీహైడ్రేషన్)తో కలిగే దుష్పరిణామాలు వల్ల ఒక్కొక్కసారి ప్రాణాంతకంగా మారుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో శరీరంలోని ప్రాథమిక అంతర్గత అవయవాలు సక్రమంగా పనిచేయకపోవడం వల్ల వడదెబ్బకు కారణమవుతుంది. సత్వరం ప్రాథమిక చికిత్స తీసుకుంటే ఉపశమనం పొందవచ్చు.

**వడదెబ్బ లక్షణాలు.. జాగ్రత్తలు:**

వడదెబ్బ తగిలితే శరీర ఉష్ణోగ్రత అమాంతం పెరిగిపోవడం, చెమట పట్టకపోవడం, వణుకు పుట్టడం, పాక్షికంగా ఫిట్స్ రావడం, అపస్మారక స్థితికి చేరుకోవడం జరుగుతోంది. మగత నిద్ర రావడం, కలవరింతలు పలకడం, పెదవులు తడిబారి పోవడం కనిపిస్తుంది. అలాంటి వ్యక్తికి వీలైనంత త్వరగా ప్రాథమిక చికిత్స అందే విధంగా చూడాలి. త్వరగా నీడ ఉన్న ప్రదేశానికి చేర్చి గాలి తగిలే విధంగా చేయాలి. శరీరం సాధారణ స్థాయి ఉష్ణోగ్రత వరకూ వచ్చే వరకూ మెత్తటి తడి వస్త్రంతో తుడవాలి. ఉప్పు కలిగిన మజ్జిగ లేదా చిటికెడు ఉప్పు కలిపిన గ్లూకోజ్ లేక ఓఆర్ఎస్‌ను తాగించాలి. అపస్మారక స్థితికి వెళ్లిన రోగితో నీరు తాగించరాదు. వెంటనే ఆరోగ్య కేంద్రానికి తరలించి మెరుగైన చికిత్స అందించాలి

- వేసవిలో రోజుకు కనీసం 15 గ్లాసుల నీరు తాగాలి.
- భోజనం మితంగా చేయాలి. పండ్ల రసాలు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ, నిమ్మరసం వంటి ద్రవ పదార్థాలు తరచూ తాగాలి.
- లేత రంగు కలిగిన తేలికగా ఉండే కాటన్ దుస్తులు ధరించాలి.
- పరిశుభ్రతకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలి. రెండు పూటలా స్నానం చేయాలి.
- ఎండ తీవ్రత అధికంగా ఉన్నప్పుడు బయటకు వెళితే గొడుగు లేదా టోపీ ధరించాలి. లేకుంటే తలకు రుమాలు చుట్టుకోవాలి.

ఇంట్లో కిటికీలు తెరిచి గదిలోకి గాలి వచ్చి చల్లబడే విధంగా చర్యలు తీసుకోవాలి.

**ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాం :** వేసవికాలం దృష్టా సంభవించే వడదెబ్బ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆరోగ్య, ఆశ సిబ్బందితో గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నాం. వడదెబ్బకు గురికాకుండా స్వీయ జాగ్రత్తలు తీసుకోవాలి. ఏరియా, ప్రభుత్వ, పీహెచ్‌సీల్లో ఓఆర్ఎస్ ద్రావణాన్ని అందుబాటులో ఉంచాం.

**- డా. సి. హెచ్. ముకుంద**
**మెడికల్ ఆఫీసర్, పి. హెచ్. సి, కొత్తలంక**

# మహిళా సంఘాల ఆర్థికాభివృద్ధికి ప్రాధాన్యం

**- డ్వాక్రా సంఘాల మహిళలను పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సాహించేందుకు మరిన్ని రుణాలు మంజూరు చేయాలి**

**- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్**




**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 17..** మహిళా సంఘాల ఆర్థికాభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ మహిళలను పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సాహించేందుకు మరిన్ని రుణాలు మంజూరు చేయాలని కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు.

జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ), సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (సెర్ప్), పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) శాఖలలో అమలవుతున్న పలు అభివృద్ధి కార్యకలాపాలపై శుక్రవారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు మంజూరు చేస్తున్న రుణాలు, వాటి వినియోగం, రికవరీ పరిస్థితులపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సమయానికి రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్ మాట్లాడుతూ.. కాకినాడ జిల్లాలో 38,528 స్వయం సహాయక సంఘాల గ్రూపుల్లో 3,88 020 మంది సభ్యులు ఉన్నారన్నారు. మహిళా సంఘాల ఆర్థికాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తు జీవనోపాధి అవకాశాలను కల్పించేందుకు అవసరమైన రుణాలు అందించి ప్రోత్సహించాలన్నారు. స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా ఉన్న మహిళలకు ఉపాధి అవకాశాలను విస్తరించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని, వారికి నైపుణ్యాభివృద్ధి శిక్షణలు అందించి చిన్న, మధ్య తరహా వ్యాపారాల వైపు దారితీయాలని కలెక్టర్ సూచించారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన ఆర్థిక సహాయం, మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించాల్సిన అవసరాన్ని వివరించారు. 2025-26 ఆర్థిక సంవత్సరం కింద 30,039 మంది లబ్దిదారులక రూ.253.58 కోట్లు స్త్రీ నిధి రుణాల కింద మంజూరు చేయడం జరిగిందన్నారు.

డీఆర్డీఏ ద్వారా ప్రతి నెల అమలు చేస్తున్న కార్యక్రమాలు జాప్యం లేకుండా సజావుగా అమలయ్యేలా చూడాలన్నారు. ప్రధానంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్‌ల పంపిణీ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. లబ్ధిదారుల సంతృప్తి స్థాయి మెరుగుపడేలా లబ్ధిదారుల ఇంటి వద్ద పింఛన్లు పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

పట్టణ ప్రాంతాలలో పేదరిక నిర్మూలనకు చేపడుతున్న కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. మెప్మా ద్వారా మున్సిపల్ ప్రాంతాల్లో అరుకు కాఫీ యూనిట్లు స్థాపించేలా చూడాలన్నారు. కొత్త జీవన ఉపాధి యూనిట్లు ఏర్పాటు పై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ సందర్భంగా మెప్మా అధికారులు సూచించారు.

ఈ సమావేశంలో డీఆర్డీఏ పీడీ జి. శ్రీనివాసరావు, అసిస్టెంట్ పీడీ జిలానీ, ఇతర విభాగాలు అధికారులు, ఏపీవోలు, మెప్మా టెక్నికల్ అసిస్టెంట్ సయ్యద్ హుస్సేన్, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణకు పిచికారి - ప్రజల్లో అవగాహన



**ఎటపాక( మనసులో మాట)ఏప్రిల్ 17:** జాతీయ కీటక జనిత రోగ నిర్మూలన కార్యక్రమం భాగంగా కూనవరం సబ్ యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం చోడవరం సచివాలయం పరిధిలోని చిన్న నల్లకుంట గ్రామంలో దోమల నివారణ కోసం మొదటి విడత ఇంటి లోపలి మిగులు పిచికారి (×=ూ) కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన వైద్య అధికారి డాక్టర్ దుర్గాప్రసాద్ గారు, దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దోమల పెరుగుదలను అరికట్టేందుకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, నిల్వ నీరు లేకుండా చూసుకోవడం, దోమతెరలను సరిగ్గా వినియోగించడం వంటి నివారణ చర్యలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో పిఎన్జి.సీతమ్మ, ఎంటీఎస్.రాజేష్, ఏఎన్ఎం లు జి. శ్రీలత, రమణి, హెల్త్ అసిస్టెంట్లు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొని పిచికారి పనులను పర్యవేక్షించారు. గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో దోమల నివారణపై చైతన్యం పెరిగిందని అధికారులు తెలిపారు.

# కోలంకలో పోషణ పక్వాడ కార్యక్రమం ఘనంగా నిర్వహణ



**కాజులూరు (మనసులో మాట) ఏప్రిల్ 17..** తాళ్ళరేవు ప్రాజెక్టు పరిధిలోని కాజులూరు మండలం కోలంక గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఎనిమిదవ పోషణ పక్వాడ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోలంక సెక్టర్ విస్తరణ అధికారి సిహెచ్ నాగలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా నాగలక్ష్మి మాట్లాడుతూ పిల్లల సమగ్ర అభివృద్ధికి సరైన పోషణతో పాటు బాల్యారంభ విద్య ఎంతో అవసరమని పేర్కొన్నారు. పిల్లల పోషణ మరియు విద్య విషయంలో తల్లితో పాటు తండ్రి కూడా సమాన బాధ్యత వహించాలని ఆమె సూచించారు. మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు ఈ నెల 9వ తేదీ నుండి 23వ తేదీ వరకు పోషకాహార పక్షోత్సవాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రతిరోజూ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ తల్లిదండ్రులకు, ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని వెల్లడించారు. ఈ పక్షోత్సవాల్లో భాగంగా 9వ రోజు కార్యక్రమంలో ప్రీ-స్కూల్ పిల్లల తల్లిదండ్రులతో కలిసి స్థానికంగా లభించే వనరులతో మట్టి బొమ్మలు, కాగితపు బొమ్మలు, కూరగాయలతో వివిధ ఆకారాలు, క్లే బొమ్మలు తయారు చేయించి పిల్లలకు అందజేశారు. ఈ కార్యక్రమం తండ్రుల్లోనూ పిల్లల అభివృద్ధిపై ఆసక్తిని పెంపొందించిందని తెలిపారు.

అదేవిధంగా హాజరైన తల్లులకు బయట లభించే చిరుతిళ్లు, జంక్ ఫుడ్ వల్ల కలిగే నష్టాలను వివరించారు. ఇంట్లో సులభంగా లభించే వంట సామగ్రితో పిల్లలకు పోషకాహారంతో కూడిన రుచికరమైన ఆహారం ఎలా తయారు చేయాలో అంగన్వాడీ కార్యకర్తలు ప్రత్యక్షంగా ప్రదర్శించారు.

ఈ కార్యక్రమంలో జి ఎం ఎస్ కే భవాని ,అంగన్వాడీ సిబ్బంది ఆరోగ్య సిబ్బంది, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఇంటర్మీడియట్ ఫలితాల్లో జిల్లా ప్రథమ స్థానం సాధించిన

# కొర్రా అనూషను సత్కారం

### - జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్..

**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 17..** పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీ చదువుతున్న కొర్రా అనూష ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో 987 మార్కులు సాధించి ఎంపీసీ విభాగంలో జిల్లాస్థాయి ప్రథమ స్థానం సంపాదించింది.

ఈ నేపథ్యంలో శుక్రవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ అనూషను తల్లి గంగారత్నం లను ప్రత్యేకంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబాన్ని పోషించే తండ్రి లేకపోయిన తల్లి ప్రోత్సాహంతో అనూష ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివి జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం సాధించడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తి, పట్టుదలతో పై చదువులు అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో గొల్లప్రోలు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎ. వెంకట్రావు, వైష్ణవి స్కూల్ ఎన్. గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతుల నవీన్ పుట్టినరోజు గోకవరం మండలం ఐటీడీపీ చాంపియన్ మింది నరేంద్ర చే

# రక్తదానం, అన్నదానం



**గోకవరం (మనసులో మాట), ఏప్రిల్ 17 :** కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ 50వ పుట్టినరోజు సందర్భంగా గోకవరం మండలం ఐటిడిపి ఛాంపియన్ మింది నరేంద్ర రాజమండ్రి ధన్వంతరి వాలంటరీ బ్లడ్ డోనర్స్ లో రక్తదానం చేసి 100 మంది యాచకులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేంద్ర మాట్లాడుతూ తండ్రికి తగ్గ తనయుడిగా జ్యోతుల నవీన్ రాజకీయ రంగంలో దూసుకుపోతూ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తు 50వ పుట్టినరోజు సందర్భంగా జగ్గంపేట నియోజకవర్గ వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అందులో తాను భాగస్వామ్యం కావడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. నవీన్ మరెన్నో ఉన్నత పదవులతో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని నరేంద్ర కోరుకున్నాడు

# జన గణన దేశ భవిష్యత్తుకు పునాది - ఎమ్మెల్యే వేగుళ్ళ




**మండపేట (మనసులో మాట ) ఏప్రిల్ 17..** జన గణన దేశ భవిష్యత్తుకు పునాదని, ప్రభుత్వ పథకాల రూపకల్పనకు, అభివృద్ధి ప్రణాళికలకు ఎంతో కీలకమని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మండపేట మండలం, మారేడుబాక గ్రామంలో జనగణనను ఎమ్మెల్యే వేగుళ్ళ శుక్రవారం ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీ నుండి 30వ తేదీ వరకు తొలి విడతగా ఇళ్ల జాబితా, వసతుల స్వీయ గణన చేస్తారని తెలిపారు. మే 1 నుండి 30 వరకు రెండో విడతలో ఎన్యూమరేటర్లు క్షేత్రస్థాయి గణన చేస్తారని అన్నారు. జనగణనలో మండపేట నియోజకవర్గ ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రెండో విడతలో జన గణన ఎన్యుమరేటర్లు ఆయా ఇళ్ల కు వచ్చినప్పుడు సరైన సమాచారం ఇవ్వాలన్నారు. ప్రభుత్వం పకడ్బందీగా రెండు విడతలగా గణన నిర్వహిస్తుందని పేర్కొన్నారు. ప్రజలు అపోహలకు తావు లేకుండా జనగణనలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అందరూ ఇచ్చే సమాచారం వల్లే భవిషత్ లో రోడ్లు, స్కూళ్లు, హాస్పిటల్స్, సంక్షేమ పథకాలు వంటి అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల చెంతకు చేరుతాయని ఎమ్మెల్యే అన్నారు. పౌరులందరూ జనగణనలో పాల్గొని అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పసలపూడి శ్రీనివాసరావు, రాయుడు గంగరాజు, పల్లి పురుషోత్తం, తారు రాంబాబు, చోడె సూరిబాబు, తహశ్శిల్దార్ తేజేశ్వరరావు, ఎంపిడిఒ కే సత్యనారాయణ, అగ్రికల్చర్ ఎ.ఒ ప్రభాకర్, ఇ.ఒ.పి.ఆర్.డి దాసరి శ్రీనివాసరావు, డిప్యూటీ తహశ్శిల్దార్ మెహర్ బాబా తదితరులు పాల్గొన్నారు.

# దేవదాయ భూముల అన్యాక్రాంతం పై విచారణ

### దేవాలయ ఆస్తుల పరిరక్షణకు గ్రామస్థుల పోరాటం



**గోకవరం (మనసులో మాట), ఏప్రిల్ 17 :** గోకవరం మండలం గుమ్మళ్ళదొడ్డి గ్రామం పురాతన శ్రీ రాములవారి ఆలయానికి సంబంధించిన సుమారు 6 కోట్ల విలువచేసే 5.72 ఎకరాల భూములు అన్యాక్రాంతమయ్యాయని, ఫలితంగా పురాతన దేవాలయంలో స్వామివారికి ధూప, దీప నైవేద్యాలు కష్టతరంగా మారాయని గ్రామానికి చెందిన యువకులు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. దీని పై స్పందించిన దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఎస్టిపి శ్రీనివాస్ తన సిబ్బందితో శుక్రవారం గ్రామస్తులు, ఫిర్యాదుదారులతో చర్చించారు. ఆలయ భూములు పరిరక్షించుటకు దేవదాయ అధికారులు, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని గ్రామస్తులు కోరారు. సకాలంలో ఫిర్యాదు పరిష్కరించి, ఈ భూముల ద్వారా వచ్చే ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి వ్యచ్చించాలని, అధికారులు కాలయాపన చేసి ఫిర్యాదులను నిర్వీర్యం చేస్తే, గ్రామస్తులంతా న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని అధికారులకు తెలియజేశారు

# మహిళా రిజర్వేషన్ బిల్లుపై హర్షం

### - మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ దుర్గారాణి



**మండపేట (మనసులో మాట ) ఏప్రిల్ 17..** పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టడంపై మండపేట మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి హర్షం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న 33% రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం తెలపడంపై ప్రధాని నరేంద్ర మోదీకి ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మహిళా సాధికారతకు చేసిన కృషిని దుర్గారాణి ప్రత్యేకంగా ప్రస్తావించారు. 50% రిజర్వేషన్ బిల్లు ఆమోదం కాకపోయినప్పటికీ, నామినేటెడ్ పోస్టుల్లో 50% మహిళలకే కేటాయించారని తెలిపారు. చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్, ఎంపీపీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ పదవుల్లో మహిళలకు పెద్దపీట వేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. అర్హులైన మహిళల పేరుతో 30 లక్షల ఇళ్ల పట్టాలు, హోం మంత్రిగా, డిప్యూటీ సీఎంగా మహిళలకు అవకాశం, చిరు వ్యాపారస్తులకు చేయూత, దిశా చట్టం ద్వారా మహిళల భద్రతకు చర్యలు తీసుకున్నారని ఆమె గుర్తుచేశారు. మహిళలను అన్ని రంగాల్లో, పార్లమెంటు, శాసనసభల్లో ముందుకు తీసుకెళ్లేందుకు అన్ని పార్టీలు కృషి చేయాలని దుర్గారాణి కోరారు.

# చిన్నారుల వికాసానికి పోషకాహారం అవసరం

### - ఐసిడిఎస్ సూపర్వైజర్లు



**పిఠాపురం, (మనసులో మాట) ఏప్రిల్ 17:** చిన్నారుల మెదడు అభివృద్ధిలో పోషకాహారం కీలక పాత్ర పోషిస్తుందని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్లు కె. సత్యనారాయణమ్మ, ప్రభావతి తెలిపారు. పోషణ్ పక్వాడ పక్షోత్సవాల్లో భాగంగా పిఠాపురంలోని పలు ప్రాంతాల్లో గర్భిణీలు, బాలింతలు, తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శిశువు జన్మించినప్పటి నుండి మూడేళ్ల వరకు మెదడు అభివృద్ధి వేగంగా జరుగుతుందని, ఈ సమయంలో సరైన పోషణతో పాటు ఎర్లీ స్టిములేషన్ (ప్రేరణ) అందించాలని సూచించారు. జంక్ ఫుడ్, ప్యాక్ చేసిన ఆహార పదార్థాల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ, స్థానికంగా లభించే సహజ సిద్ధమైన ఆహారాన్ని తీసుకోవాలని అవగాహన కల్పించారు. అనంతరం అంగన్వాడీ కార్యకర్తలు ప్లకార్డులతో పట్టణంలో ర్యాలీ నిర్వహించి, పోషణ మరియు ఆరోగ్య సందేశాలను ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు,అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.




## అనపర్తి జిబిఆర్ లో అగ్ని ప్రమాదాల పై

# అవగాహన

### - అగ్నిమాపక అధికారి శ్రీనివాస్ రెడ్డి

**అనపర్తి (మనసులో మాట) ఏప్రిల్ 17:** అనపర్తి మండలం అనపర్తి జిబిఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలో నాలుగవ రోజున అగ్నిమాపక వారోత్సవాలు. దేశవ్యాప్తంగా ఏప్రిల్ 14 నుండి ఏప్రిల్ 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా నాలుగో రోజున జిబిఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలో అగ్ని ప్రమాదాల నివారణ మొదలైన అంశాలపై అవగాహన కార్యక్రమం మరియు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి నివారణ గురించి అగ్నిమాపక అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలియపరచడమైనది. తదనంతరము విద్యార్థిని విద్యార్థులచే మాక్ డ్రిల్ చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.పి అబ్బాయి రెడ్డి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి ఆర్ఎల్ స్వామి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆనంద్ అధ్యాపకేతర సిబ్బంది ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్స్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వాగ్దేవి నగర మహాలక్ష్మి ఆలయ అభివృద్ధికి రూ.10వేలు విరాళం



**కొత్తపేట( మనసులో మాట) ఏప్రిల్ 17..**ఆత్రేయపురం మండలం ర్యాలీ గ్రామంలో వేంచేసి ఉన్న వాగ్దేవి నగర మహాలక్ష్మి ఆలయ ప్రాంగణంలో ముత్యాలమ్మ తల్లి ఆలయ అభివృద్ధి కి రూ,10వేలు విరాలని ఆలయ ఈవో భాగవతల వెంకట రమణమూర్తి చైర్మన్ నామాల శ్రీనివాస్ లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలక మండల సభ్యులు దత్తు, శ్రీనివాసు, తదితరులు పాల్గొన్నారు

## నీటి సంరక్షణ పట్ల అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు



**అనపర్తి, (మనసులో మాట) ఏప్రిల్ 17:** అనపర్తి మండలం పేరా రామచంద్రపురం గ్రామంలో జల్ పక్వాడా కార్యక్రమం లో భాగంగా, నీటిని వృధా చేయకుండా, నీటి సంరక్షణ పట్ల అవగాహన కల్పిస్తూ, నీటి సంరక్షణ చర్యలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పేరా రామచంద్రపురం 8వ తరగతి విద్యార్థునులచే ర్యాలీ నిర్వహించి,ఇంటింటికి వెళ్ళి గ్రామస్తులకు భూగర్భ జలాలపై అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భోతికశాస్త్ర ఉపాధ్యాయులు గంగిరెడ్డి, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు రామకృష్ణ పాల్గొన్నారు.

### భారతీయ జనతా పార్టీ తూర్పుగోదావరి జిల్లా

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై జిల్లా స్థాయి కార్యశాల




**అనపర్తి, (మనసులో మాట) ఏప్రిల్ 17:** రాజమహేంద్రవరం లో తూర్పుగోదావరి జిల్లా బిజెపి కార్యాలయంలో "స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్" పై జిల్లా స్థాయి కార్యశాలలో పాల్గొన్న ఎస్ ఐ ఆర్ రాష్ట్ర కన్వీనర్ అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, శాసనమండలి బిజెపి పక్ష నేత సోము వీర్రాజు,జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర. రాజమహేంద్రవరం పార్లమెంట్ పరిధిలో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా బి ఎల్ ఎ - 1 నియామక పత్రాలను అందచేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, తూర్పుగోదావరి జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ రాష్ట్ర కన్వీనర్ అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా ఎన్నికల కమిషన్ తీసుకోవడం జరిగింది. అనేకసార్లు ఈ కార్యక్రమం జరిగినప్పటికీ కాంగ్రెస్ పార్టీ తప్పుడు విమర్శలు చేస్తూ ఇదేదో భారతీయ జనతా పార్టీ చేపట్టిన కార్యక్రమంగా వారు మాట్లాడటం జరుగుతుంది. ఇది ఎట్టి పరిస్థితుల్లోనూ పార్టీలకు సంబంధించిన కార్యక్రమం కాదు. ఎన్నికల కమిషన్ స్వతంత్రంగా వ్యవహరిస్తూ దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. 1952 నుంచి అనేకసార్లు ఈ కార్యక్రమాన్ని చేయడం జరిగింది. గత 20 సంవత్సరాలుగా జరుగని నేపథ్యంలో దేశ వ్యాప్తంగా ఇప్పుడు జరుగుతుంది.

ఎస్ఐఆర్ కార్యక్రమం ప్రాముఖ్యత, బూత్ స్థాయి వరకు పార్టీ నిర్మాణాన్ని మరింత బలోపేతం చేసే దిశగా తీసుకోవాల్సిన చర్యలపైన, బి ఎల్ ఎ 1 విఎల్ఎ 2 నియామకం ఆవశ్యకత,ఓట్ల నమోదు కార్యక్రమం పైన వివరించడం జరిగింది.ఒక పౌరుడికి ఒకటే ఓటు కలిగి ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం జరుగుతుంది. వైఎస్ఆర్సిపి హయాంలో తిరుపతి ఎన్నికల్లో దొంగ ఓట్లు నమోదు చేసి ప్రజాస్వామ్యాన్ని ఏ విధంగా అబాస్యం చేశారో మనమే చూసాం. అదేవిధంగా శాసనమండలి గ్రాడ్యుయేట్ ఎన్నికలలో కనీసం 10వ తరగతి కూడా పాస్ కాని వారికి ఓటు హక్కు క్రియేట్ చేసి అక్కడ కూడా ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేసే విధంగా ప్రవర్తించారు. అటువంటి కార్యక్రమాలకు చోటు ఇవ్వకూడదు ఓటు హక్కు అనేదాన్ని వజ్రాయుధంగా మనం భావిస్తున్నామో ఆ వజ్రాయుధంతో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనే సత్సంకల్పంతో ఎన్నికల కమిషన్ ఈ కార్యక్రమాన్ని తీసుకుంటే కాంగ్రెస్ పార్టీ దాన్ని తప్పుదారి పట్టించే విధంగా ప్రచారం నిర్వహిస్తుంది. సాక్షాత్తు సుప్రీంకోర్టు ఎస్ఐఆర్ ని సమర్థిస్తూ ఎన్నికల కమిషన్ స్వతంత్రంగా వ్యవహరిస్తుంది అన్ని రాజకీయ పార్టీలు ఇందులో భాగస్వామ్యులు కావాలని స్పష్టం చేసింది. ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఒక భాగస్వామిగా ఉంది తప్పించి ఇది భారతీయ జనతా పార్టీ కార్యక్రమం కాదు అని కాంగ్రెస్ పార్టీకి స్పష్టం చేస్తూ కాంగ్రెస్ పార్టీ చేసే తప్పుడు ప్రచారం కారణంగా ప్రజల్లో కూడా ఒక దురభిప్రాయం కలిగే అవకాశం ఉంది

ప్రజలందరూ కూడా ఓటు హక్కు నమోదు చేయించుకోవాలి. కుటుంబ సభ్యుల సమగ్ర సమాచారాన్ని నమోదు చేయించుకోవాలి. ఆధార్ తో లింకు చేసేటప్పుడు ఈ సమగ్ర సమాచారం కావాల్సి ఉంటుంది. కాబట్టి అందరిని నమోదు చేయించుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము.దేశంలో మహిళల ప్రాతినిధ్యం చట్టసభల్లో పెంచాలనే ఉద్దేశ్యంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏదైతే గతంలో ఆమోదించబడిన బిల్లుకు సంబంధించి సెన్సెస్ కు సంబంధించి అమెండ్మెంట్ తీసుకురావాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం నారీశక్తి బిల్లుని పార్లమెంటులో ప్రవేశ పెట్టడం అలాగే డీ లిమిటేషన్ కి సంబంధించిన బిల్లు ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ రెండు ఆమోదం పొంది 2029 లోనే మహిళలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలి ఏదైతే స్థానిక సంస్థలకు మాత్రమే పరిమితమైన మహిళకు చట్టసభల్లో కూడా రిజర్వేషన్ అమలు చేయాలి తద్వారా 272 మంది మహిళలకు పార్లమెంటులో స్థానం కల్పించాలి అనే ఒక విప్లవాత్మకమైన మార్పుని తీసుకురావాలనే ఉద్దేశ్యంతో నరేంద్ర మోడీ నాంది పలకడం జరిగింది.కానీ దాన్ని ఏదో విధంగా అడ్డుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఆ బిల్లును ఆమోదం కాకుండా చేయాలని ప్రయత్నించడం జరుగుతుంది. ముఖ్యంగా మహిళలకు ప్రాతినిధ్యం కల్పించాలని ఎంతో కాలంగా అందరూ కోరుకుంటున్నారు. అయితే కాంగ్రెస్ యొక్క కుటిల రాజకీయాల వల్ల ఇది సాధ్యపడని పరిస్థితి ఏర్పడింది. ఈరోజు ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో తప్పనిసరిగా ఈ బిల్లు ఆమోదం పొందుతుందని ఆశాభావం వ్యక్తం చేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి.

ఈ జిల్లా కార్యశాలలో శాసనమండలి బిజెపి పక్ష నేత సోము వీర్రాజు,జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర,రాష్ట్ర పదాధికారులు , రాజమహేంద్రవరం పార్లమెంట్ పరిధిలోని బిఎల్ ఎ-1 లు,జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (పాలీసెట్ 2026)



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 17..** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంకేతిక విద్యా మండలి ఆధ్వర్యంలో, 202627 విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ, సహాయ మరియు ప్రైవేట్ పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ కళాశాలలలో డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించబడే పాలీసెట్ 2026 (పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ) పరీక్షలను వివిధ శాఖల సమన్వయంతో సజావుగా నిర్వహించాలని డి.ఆర్.ఓ డి. తిప్పేనాయక్ కోరారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్ వివేకానంద హాలులో పోలిసెట్ సమన్వయ కమిటి సమావేశం నోడల్ అధికారి డి.ఆర్.ఓ అధ్యక్షతన జరిగింది. వివరాలుఇలా ఉన్నాయి.2026 ఏప్రిల్ 25 వ తేది (శనివారం) ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు పరీక్ష కేంద్రాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 120 నగరాలు, పట్టణాలలో ఏర్పాటు చేయబడినవి.కాకినాడ జిల్లా లో మొత్తం 36 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయబడినవి. వాటి వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

కాకినాడ పట్టణం 18 కేంద్రాలు
పెద్దాపురం 5 కేంద్రాలు
పిఠాపురం 5 కేంద్రాలు
సామర్లకోట 4 కేంద్రాలు
తుని 4 కేంద్రాలు

మొత్తం 11,284 మంది అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరుకానున్నారు. జిల్లాలో పరీక్షను సక్రమంగా, పారదర్శకంగా మరియు అంతరాయం లేకుండా నిర్వహించేందుకు జిల్లా పరిపాలన సమగ్ర చర్యలు చేపట్టింది.

జిల్లా రెవెన్యూ అధికారి డి. తిప్పే నాయక్ నోడల్ అధికారి అధ్వర్యం లో వి. విజయ్‌కుమార్ ప్రిన్సిపాల్, ఆంధ్ర పాలిటెక్నిక్, కాకినాడ జిల్లా సమన్వయకర్త (డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ పాలీసెట్ 2026) మరియు

వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసి అన్ని ఏర్పాట్లు చేయమని ఆదేశాలు జారీ చేసారు. పరీక్ష కేంద్రాలు మరియు ప్రశ్నపత్రాల నిల్వ కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయలని, పరీక్ష సామగ్రి రవాణాకు పోలీస్ ఎస్కార్ట్ ఏర్పాటు చేయవలేనని, ఫ్లయింగ్ స్క్వాడ్స్ ద్వారా పర్యవేక్షణ కొనసాగించలని, పరీక్ష కేంద్రాల వద్ద ట్రాఫిక్ నియంత్రణ చర్యలు అమలు చేయలని, పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలలో బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ 163 (పూర్వం జతీ్రా.జ 144) మరియు బి ఎన్ ఎస్ సెక్షన్ 189 అమలులో ఉంచాలని,ఏప్రిల్ 24 వ తేది మరియు 25 తేదీలలో అన్ని కేంద్రాలకు నిరంతర విద్యుత్ సరఫరా కల్పించాలని, పరీక్ష కేంద్రాలలో తాగునీరు, పరిశుభ్రత సదుపాయాలు కల్పించాలని, వేసవి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అభ్యర్థుల సౌకర్యార్థం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, పరీక్ష కేంద్రాలలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయవలేనని, అత్యవసర పరిస్థితుల కోసం ఫైర్ సర్వీసులు సిద్ధంగా ఉంచాలని, పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలలో అమలులో ఉన్న నిబంధనలు పాటించాలి, అభ్యర్థులు ముందుగానే పరీక్ష కేంద్రాలకు హాజరుకావాలి, ప్రజలు మరియు తల్లిదండ్రులు అధికారులకు సహకరించి పరీక్షను విజయవంతం చేయాలి.డి. తిప్పే నాయక్ జిల్లా రెవెన్యూ అధికారి, నోడల్ అధికారి పాలీసెట్ 2026 వి. విజయ్‌కుమార్ ప్రిన్సిపాల్, ఆంధ్ర పాలిటెక్నిక్, కాకినాడ జిల్లా సమన్వయకర్త పాలీసెట్ 2026

# మహిళపై హత్యాయత్నం - పోలీసుల అదుపులో బి.టెక్ విద్యార్థి




**ఐ. పోలవరం, ( మనసులో మాట) ఏప్రిల్ 17..** ప్రశాంతంగా ఉండే కోనసీమ ఒక్కసారిగా ఉలిక్కిపడింది. కిరాణా దుకాణం నిర్వహించే మహిళను పీకకోసి చంపేందుకు ప్రయత్నించడంతో ఒక్కసారిగా కలకలంరేగింది. డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఐ.పోలవరం మండలం పాత ఇంజరం పరిధిలోని వడ్డిచెరువు ప్రాంతంలో శు క్రవారం మహిళపై జరిగిన హత్యాయత్నం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. స్థానికంగా కిరాణా దుకాణం నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్న పేరాబత్తుల మహాలక్ష్మి (45)పై అదే ప్రాంతానికి చెందిన జొన్నాడ శ్రీనివాస్ తేజ (సన్నీ 21) అనే యువకుడు పథకం ప్రకారం చాకుతో దాడి చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఉదయం సమయంలో మహాలక్ష్మి తన దుకాణాన్ని తెరిచి శుభ్రం చేస్తూ ఉండగా, పరిచయం ఉన్న వ్యక్తిగా నిందితుడు అక్కడికి చేరుకున్నాడు. సాధారణంగా కస్టమర్‌లా ప్రవర్తిస్తూ తెలగపిండి, బ్రెడ్ ప్యాకెట్ కావాలని అడిగాడు. ఆమె ఆ వస్తువులను తీసుకురావడానికి దుకాణం లోపలికి వెళ్లే సమయంలో, ముందుగా సిద్ధం చేసుకున్న చాకును బయటకు తీసి ఒక్కసారిగా మెడ, దవడ ప్రాంతాల్లో తీవ్రంగా దాడి చేశాడు. ఆకస్మిక దాడితో మహాలక్ష్మి నేలపై కుప్పకూలి గట్టిగా కేకలు వేయడంతో పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తమయ్యారు. రక్తస్రావంతో తీవ్రంగా గాయపడిన మహాలక్ష్మిని స్థానికులు వెంటనే అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం కాకినాడకు తరలించారు. ప్రస్తుతం ఆమెకు చికిత్స కొనసాగుతున్నట్లు సమాచారం. ఘటన అనంతరం నిందితుడు తనపై అనుమానం రాకుండా ఉండేందుకు చాకచక్యంగా నాటకం ఆడినట్లు పోలీసులు వెల్లడించారు. ఇద్దరు వ్యక్తులు బైక్‌పై వచ్చి దాడి చేసి పారిపోయినట్లు స్థానికులను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేశాడు. అయితే బాదితురాలు ఇచ్చిన సమాచారం ఆధారంగా నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల విచారణలో ఈ దాడి వెనుక ఉన్న అసలు కారణాలు బయటపడ్డాయి. నిందితుడు జూదానికి, బెట్టింగ్ లకు అలవాటు పడి, ఇటీవల భారీగా డబ్బులు కోల్పోయినట్లు తేలింది. నాలుగు రోజుల క్రితం బాధితురాలి వద్దకు వెళ్లి తన తల్లి నల్లపూసల గొలుసు అడిగిందని అబద్ధం చెప్పి, ఆమె వద్ద ఉన్న బంగారు గొలుసును తీసుకున్నాడు. ఆ గొలుసును బంగారం దుకాణంలో తాకట్టు పెట్టి వచ్చిన డబ్బును కూడా జూదం, బెట్టింగ్ లో పోగొట్టుకున్నాడు. ఈ విషయం ఇంట్లో తెలియడంతో కుటుంబ సభ్యులు గొలుసు తిరిగి తీసుకురావాలని ఒత్తిడి చేయడంతో, నిజం బయటపడకుండా ఉండేందుకు మహాలక్ష్మిని హత్య చేయాలని ముందుగానే పథకం వేసి ఈ దాడికి పాల్పడ్డాడని పోలీసులు తెలిపారు. ఆసుపత్రి నుంచి అందిన సమాచారం ఆధారంగా ఐ.పోలవరం పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. తక్షణమే స్పందించిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. మరింత విచారణ జరిపి నిందితుడి కోర్టులో హాజరుపరుస్తామని తెలిపారు. ఈ ఘటన నేపథ్యంలో జిల్లా ఎస్పీ రాహుల్ మీనా తరపున పోలీసులు యువతకు గట్టిగా హెచ్చరిక జారీ చేశారు. జూదం, బెట్టింగ్‌లకు అలవాటు పడితే ఆర్థికంగా మాత్రమే కాకుండా జీవితాన్ని కూడా నాశనం చేసుకునే పరిస్థితి వస్తుందని తెలిపారు. కుటుంబాలు, సమాజం నష్టపోకుండా యువత అలాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.

ఈ ఘటనతో వడ్డి చెరువు ప్రాంతంలో భయాందోళన నెలకొనగా, పోలీసులు భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేశారు.



### విశ్రాంతి కన్నా

# ప్రజలే ముఖ్యం

### సోమవారం తేటగుంటకు రానున్న యనమల

**తుని,(మనసులో మాట) ఏప్రియల్ 17..** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గ ప్రజలకు మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను కలవడానికి మాజీ ఆర్థిక మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు ఈ నెల 20వ తేదీ సోమవారం సాయంత్రం తేటగుంటలోని తమ క్యాంప్ కార్యాలయానికి చేరుకోనున్నారు. ఇటీవల ఆయన గుండె సంబంధిత శస్త్రచికిత్స చేయించుకుని ప్రస్తుతం కోలుకుంటున్నారు. శస్త్రచికిత్స అనంతరం వైద్యులు ఆయనకు మరికొన్ని రోజుల పాటు పూర్తి విశ్రాంతి అవసరమని స్పష్టంగా సూచించినప్పటికీ, ప్రజల పట్ల ఉన్న మక్కువతో, కార్యకర్తలను కలుసుకోవాలనే ఉద్దేశంతో ఆయన తేటగుంటకు విచ్చేస్తున్నారు. తన ఆరోగ్యం కంటే ప్రజల సంక్షేమమే ముఖ్యమని భావించే యనమల రామకృష్ణుడు , విశ్రాంతి సమయంలోనూ క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. కావున సోమవారం సాయంత్రం నుండి ఆయన క్యాంప్ కార్యాలయంలో అందుబాటులో ఉంటారని తెలియజేశారు.

## గోకవరంలో చల్లటి మజ్జిగ పంపిణి



**గోకవరం (మనసులో మాట), ఏప్రిల్ 17 :** గోకవరం మండలం గోకవరం గ్రామంలో జగ్గంపేట అభివృద్ధి కమిటీ చైర్మన్, కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతులు నవీన్ 50వ జన్మదినం సందర్భంగా శు క్రవారం గోకవరం వార్డు మెంబర్ చిటికెల ఫాండు ఆధ్వర్యంలో జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ డైరెక్టర్ మంగ రౌతు రామకృష్ణ ( రాము) సమక్షంలో పలువురు చిన్నారులకు, ప్రయాణికులకు చల్లటి మజ్జిగ ఇచ్చి తమ అభిమానాన్ని పంచుకున్నారు. ఎండలో దాహార్తి తీర్చడం చాలా సంతోషదాయకమని నవీన్ ప్రజాక్షేత్రంలో ఆరోగ్యకరమైన రాజకీయం దిశగా ముందడుగు వేస్తూ మంచి ఆయుష్య కలిగి జీవించాలని తండ్రికి తగిన తనయుడుగా ఎదగాలని ఆశించారు



### హిందీ ప్రచార సభ ప్రాథమిక పరీక్షల్లో

# జడ్‌పిహెచ్‌ఎస్ ఓల్డ్ టౌన్ అనపర్తి విద్యార్థుల ఘన విజయం



**అనపర్తి (మనసులో మాట) ఏప్రిల్ 17 :** హిందీ ప్రచార సభ, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఫిబ్రవరిలో నిర్వహించిన ప్రాథమిక హిందీ పరీక్షల్లో , జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్, ఓల్డ్ టౌన్ అనపర్తి విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి ఘన విజయాన్ని సాధించారు.

ఈ పరీక్షలకు మొత్తం 46 మంది విద్యార్థులు హాజరుకాగా, అందరూ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులై పాఠశాలకు, గ్రామానికి, తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. సుజాత విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేస్తూ, విద్యార్థులు హిందీ పట్ల చూపిన ఆసక్తి కృషిని ప్రశంసించారు. ఈ విజయానికి కారణమైన హిందీ ఉపాధ్యాయులు మహమ్మద్ సఫీర్, అహమ్మద్ షేక్ కాలేషా ని చేశారు ప్రత్యేకంగా అభినందించారు. అలాగే పిల్లలను హిందీ పరీక్షలు రాయడానికి ప్రోత్సహించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. హిందీ ఉపాధ్యాయులు మాట్లాడుతూ, ప్రధానోపాధ్యాయురాలు కె. సుజాత ప్రోత్సాహం, తోటి ఉపాధ్యాయుల సహకారం, తల్లిదండ్రుల ప్రేరణ మరియు విద్యార్థుల పట్టుదల వల్లే ఈ విజయాన్ని సాధించగలిగామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం జి. సత్తిరెడ్డి, జి. పట్టాభి, బి. హరి ప్రసాద్ రావు, వి. పద్మకుమారి, కె. పద్మావతి, ఏ. శ్రీలత, డి. శేషాయమ్మ, కె. సూర్య సతీష్ రాజా, ఎం. సురేష్, టి. బంగారు నాయుడు, కె. శివశంకర్, ఎన్. ప్రశాంతి, కె. విజయ కుమారి, పి. మణికంఠ కుమార్, టి. ఉమ, ఎం. అనిరుధ్, ఎం. మాలతి,తో పాటు పాఠశాల ఎస్.ఎమ్.సి చైర్మన్ టి. రామకృష్ణ రెడ్డి, సభ్యులు హిందీ ఉపాధ్యాయులకు, విద్యార్థులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# నవీన్ కు ఆశీస్సులు అందించిన ఉపాధి కూలీలు

### కూలీల సమక్షంలో నవీన్ జన్మదిన వేడుకలు - మండల టిడిపి ప్రధాన కార్యదర్శిగునిపే భరత్



**గోకవరం (మనసులో మాట), ఏప్రిల్ 17 :** కాకినాడ జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ 50వ పుట్టినరోజు సందర్భంగా గోకవరంలో మహిళలు, ఉపాధి కూలీలకు స్వీట్స్, ఫ్రూట్ జ్యూస్ ప్యాకెట్స్, మజ్జిగ ప్యాకెట్స్, కూలీలకు వేసవి వేడి తగలకుండా నీడ కోసం మైకా బకరాలు గునిపే భరత్ అందజేశారు. అనంతరం కేక్ కట్టింగ్ చేసిన కార్మికులు అందరూ నవీన్ కి పుట్టినరోజు ఆశీస్సులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మచ్చా మోహన్, గునిపే భీమరాజు, జక్కల చిన్ని, చీకట్ల శ్రీను, మోటపర్తి ఆనంద్, కొల్లపు చంటి, వడ్లపాటి పవన్, దంతే యేసు, నరిశెట్టి రామకృష్ణ, కడుగుల రమణ, ఫీల్డ్ అసిస్టెంట్ రామకృష్ణ, మెట్లు, ఉపాధి కూలీలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.